# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

## మహబూబ్‌నగర్

మంగళవారం | ఫిబ్రవరి 11, 2025 | www.navatelangana.com


## విలువైన భూములను దోచిపెట్టడానికే లగచర్ల రైతులపై అక్రమకేసులు

- కొడంగల్‌లో జరిగిన రైతు మహాధర్నా..
- దామరగిద్ద తండా రైతుల కోసం కూడా పోరాడుతాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అనుముల అన్నదమ్ముల కోసం, అదానీ కోసం, అల్లుడి కోసమే కొడంగల్ నియోజకవర్గంలో సంవత్సరం నుంచి కురుక్షేత్ర యుద్ధాన్ని తలపించేలా రేవంత్ రెడ్డి అరాచకాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు ఆరోపించారు. తన మనుషులకు వేల కోట్ల రూపాయల విలువైన భూములను దోచిపెట్టడానికే లగచర్ల రైతులపై అక్రమకేసులు బనాయించారని విమర్శించారు. ఇవాళ కొడంగల్ లో జరిగిన రైతు మహాధర్నాలో పాల్గొన్న కేటీఆర్, అల్లుడికి కట్నం కింద ఇవ్వడానికే లగచర్ల భూములకు రేవంత్ సూటీ పెట్టిండన్నారు. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టుగా హామీలను అమలుచేస్తున్నానని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి, దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పట్నం నరేందర్ రెడ్డిపై పోటీ చేస్తే కొడంగల్ ప్రజలే తీర్పు చెపుతారన్నారు. 50 వేల మెజార్టీకి ఒక్క ఓటు తగ్గినా తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. కేటీఆర్ కామెంట్స్ కౌరవరాజు దుర్యోధనుడు లాగా సంవత్సర కాలంగా అరాచకాలు చేస్తున్న రేవంత్ రెడ్డికి ఎదురొడ్డి కొడంగల్ ఆడబిడ్డలు అన్నదమ్ములు పోరాడుతున్నారు. సంవత్సర కాలంగా లగచర్ల ,కొడంగల్ లో కురుక్షేత్ర యుద్ధం నడుస్తుంది. 14 నెల పదవీకాలంలో రైతులు ,మహిళలు, వృద్ధులు, యువత కోసం రేవంత్ రెడ్డి ఒక పని కూడా చేయలేదు. అనుముల అన్నదమ్ముల కోసం,అల్లుడి కోసం, ఆదానికోసం, బామ్మర్దుల కోసం ,ఆయన కుటుంబ సభ్యులకు వందల వేల కోట్లు దోచిపెట్టడానికి కొడంగల్ భూములు ధారా దత్తం చేయడానికి రేవంత్ రెడ్డి బ్రహ్మాండంగా పనిచేస్తున్నాడు. కొడంగల్ నియోజకవర్గంలో తొండలు కూడా గుడ్లు పెట్టవని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పిండు. కానీ ఎక్కడ చూసినా పచ్చని పంట పొలాలతో కొడంగల్ నియోజకవర్గం కళకళలాడుతుంది.అల్లునికి కట్నం కింద లగచర్ల భూములు ఇవ్వడానికి రేవంత్ రెడ్డి సూటి పెట్టిండు. లంబాడి ఆడబిడ్డలు గడప దాటి బయటకు రారు అలాంటి వాళ్లను ఢిల్లీ వెళ్లి న్యాయం కోసం అడిగేలా రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరించాడు. అదాని కంపెనీకి, అల్లుడి ఫార్మ కంపెనీకి భూములు గుంజుకోవడానికి రేవంత్ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. ఎకరం 60 - 70 లక్షలు విలువ చేసే భూములకు 10 లక్షలు పరిహారం ఇవ్వడం ఏంటని అడిగినందుకు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు బనాయించారని తెలిపారు. ంవంత్ రెడ్డికి దమ్ముంటే కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు.పట్నం నరేందర్ రెడ్డి ప్రచారం కూడా చేయడు ఇంట్లోనే ఉంటాడు. అయినా సరే ఆయనకు 50 వేల మెజారిటీకి ఒక్క ఓటు తక్కువ వచ్చిన నేను రాజకీయ సన్యాసం తీసుకుంటానని తెలిపారు. తెలంగాణ రైతులకు ఎకరానికి 17,500 రేవంత్ రెడ్డి బాకీ ఉన్నాడు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అయిపోయాయి అంటే రేవంత్ రెడ్డి రైతుబంధు వెయ్యడు. రైతు భరోసా కింద 15000 ఇస్తానని 12000 ఇస్తున్న రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి.పట్నం నరేందర్ రెడ్డి రైతుల కోసం,బంజారా అన్నదమ్ముల కోసం జైలుకు పోతే రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలను కొంటూ 50 లక్షల రూపాయలతో అడ్డంగా దొరికిండు. నేను చెప్పే మాటలు నిజం కాదు అని నిరూపించాలనుకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రేవంత్ రెడ్డి మళ్ళీ ఎన్నికలకు పోవాలి.

**దామరగిద్ద తండా రైతుల కోసం కూడా పోరాడుతాం.**

4350 కోట్ల రూపాయలతో కొడంగల్ కు నీళ్లు తెస్తానని రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నాడు కానీ కాంట్రాక్టర్లకు ఆయన మనుషులకు కమిషన్ ఇవ్వడానికి తప్ప కొడంగల్ ప్రజల కోసం అయితే కాదు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో 1,53,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చే సొలత్‌ని కేసీఆర్ చేశారన్నారు.కార్యక్రమంలో మాజీ మంత్రి నీరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ లక్ష్మారెడ్డి,సబితా ఇంద్రారెడ్డి, సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆచూకీ కోసం పోలీసులకు తల్లి ఫిర్యాదు

నవతెలంగాణ- నవాబ్ పేట..

మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామానికి చెందిన యువకుడు బాగరి నవీన్ కుమార్ (21) ఈ నెల 8వ తారీకు నుంచి కనబడటం లేదని తల్లి బాగరి అనసూయ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది ఇంట్లో ఎవరూ లేని సమయంలో చెప్పకుండా బయటికి వెళ్లిపోయాడని గత మూడు రోజులుగా ఎక్కడ వెతికిన ఆచూకీ లభ్యం కాలేదని తన కొడుకును ఆచూకీ కోసం వెతికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది .ఈ సందర్భంగా తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

## విద్యాభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి

- జేబీఎం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ సుదర్శన్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని జవహర్ బాల్ మంచ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ సుదర్శన్ అన్నారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల-1 గురుకుల పాఠశాలలో సుదర్శన్ ఆధ్వర్యంలో విద్యార్థినులు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ లేఖలు రాశారు. ఈ సందర్భంగా



సుదర్శన్ మాట్లా డుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో మంత్రివర్గంలో చర్చించి విద్యార్థుల కోసం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను విద్యార్థులను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం ప్రిన్సిపల్ లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ నాహీదా బేగం, టీచర్లకు జవహర్ బాల్ మంచ్ క్యాలెండర్లను అందజేశారు. కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ జిల్లా కోఆర్డినేటర్లు ప్రసాద్ ముదిరాజ్, శ్రీకాంత్, సంతోష్, వైస్ ప్రిన్సిపల్ నాహీదా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో కింగ్ షోటోకాన్ విద్యార్థులకు పతకాలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

విశాఖపట్నంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన 2వ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపి యన్‌షిప్‌లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే లో ఇండియా విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సోమ వారం అభినందించారు. సీనియర్ వ్యక్తిగత కరా లో మహమ్మద్ హుజేఫ్ షరీఫ్ బంగారు పతకం, కుమితే



విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. అదే విధంగా 15 ఏళ్ల విభాగంలో మారియ బేగం బంగారు పతకం, 13 ఏళ్ల విభాగంలో ఆయేషా బేగం బంగారు పతకం, సాబేర్ పాషా బంగారు పతకం, 14 ఏళ్ల విభాగంలో సూఫియన్ అలీ బంగారు పతకం, 12 ఏళ్ల విభాగంలో అమాన్ అలీ బంగారు పతకం, అదేవిధంగా హఫీసా బేగం రజత పతకం, బి నిఖిల్ రజక పతకం, సాయి ప్రణీత్ కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు సినీ హీరో సుమన్ చేతులమీదుగా పతకాలు, సర్టిఫికెట్ అందుకున్నట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్ల కొత్వాల్ , కింగ్ షోటోకాన్ కరాటే ప్రతినిధులు లక్ష్మణ్, చెన్న వీరయ్య, రఫిక్ పటేల్ , బాలు మహేందర్ నాయక్, తిరుపతయ్యతోపాటు కాంగ్రెస్ నాయకుడు సిరాజ్ ఖాద్రీ అభినందించారు.

## 12 దాటిన ప్రారంభంగానీ ప్రజావాణి

- ఖాళీగా ఉన్న స్టేజి

నవ తెలంగాణ- బాలానగర్

ప్రతి సోమవారం ప్రభుత్వ ఆదేశాల అనుసారం ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తుంది. బాలానగర్లో సోమవారం 12 దాటిన స్టేజ్ పైన అధికారులు నిల్ కార్యదర్శి. అధికారులు లేరు ఫిర్యాదులు లేవు. ఎందుకు ఈ ప్రజావాణి మొక్కుబడిగా సాగుతున్నది.



# ప్రజావాణికి 142 దరఖాస్తులు

- కలెక్టర్ విజయేందిర బోయి
- సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశం
- 14,15న ఫన్ గేమ్స్,మూవీ నైట్,మార్కెట్ స్టాల్ లు, ఫుడ్ స్టాల్ లు, సాంస్కృతిక కార్యక్రమాలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావు లతో కలిసి ప్రజల నుండి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో ప్రజల నుండి 142 దరఖాస్తులు అందాయని ఆమెతెలిపారు. అట్టి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా వాణిలో రెవెన్యూ,సర్వే ల్యాండ్‌రికార్డ్స్,డీఆర్‌డిఏ, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ కేవీవీ రవి కుమార్,డి.ఆర్‌డిఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ గౌరవ రాష్ట్ర మంత్రులు, ఎంపిలు,ఎమ్మెల్సీలు వి.ఐపిల నుంచి అందిన లేఖలు సంబంధిత అధికారులు పరిశీలించి తీసుకున్న చర్య నివేదిక నిర్ణీత ప్రోఫార్మా లో ప్రాథమిక,తుది సమాధానం అంద చేయాలని ఆదేశించారు. జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు అర్.ఓలు,ఏ.అర్.ఓ లను నియమించినట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు స్టేజ్ 1 అర్. ఓ, ఏ.అర్. ఓ,స్టేజ్ 2 అర్.ఓ లను నియమించినట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ స్టేజ్ 1అర్. ఓ, ఏ.అర్. ఓ,స్టేజ్ 2 అర్. ఓ లకు ఈ నెల 11,12 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో శిక్షణ ఉంటుందని తెలిపారు.ఈ నెల 14,15 తేదీలలో



"మన మహబూబ్ నగర్ మహెూత్సవం" కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామంలో ఉదయం 10.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకునిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.మహబూబ్ నగర్ మున్సిపాలిటీ మహబూబ్ నగర్ కార్పొరేషన్ గా ఏర్పాటు సందర్భంగా మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14,15 తేదీల్లో రెండు రోజులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫన్ గేమ్స్,మూవీ నైట్,మార్కెట్ స్టాల్ లు,ఫుడ్ స్టాల్ లు, సాంస్కృతిక, ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మోహన్‌రావు ,డీఆర్. ఓకెవివి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఫిర్యాదులు తక్షణమే పరిష్కారం చేస్తా: ఎస్పీ

నవతెలంగాణ-జడ్చర్ల

జడ్చర్ల రూరల్ పోలీస్ స్టేషన్ ప్రజావాణిలో పాల్గొన్న జిల్లా ఎస్పీ జానకి సోమవారం ఉదయం జడ్చర్ల రూరల్ పోలీస్ స్టేషన్ లో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీజానకి పోలీస్ స్టేషన్ లకు వచ్చే ఫిర్యాదులు తక్షణమే పరిష్కారం కావాలనే ఉద్దేశంతో తానే జడ్చర్ల పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పట్ల పరిష్కార దిశగా సంబంధిత అధికారుల తో వెంబడే మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్పి అన్నారు ప్రజావాణి ఫిర్యాదులలో ఎక్కువ శాతం భూమికి సంబంధించిన ఫిర్యాదులు ,భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. కాబట్టి సమస్యలు తొందరగా పరిష్కారం అయ్యే విధంగా తానే వచ్చి పాల్గొన్ననని తెలిపారు.ఈ విధంగా చేయడం వల్ల సమస్యలు తొందర పరిష్కారమై బాధితులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని చెప్పారు.

## మెట్రో నగరాలలోని విద్యార్థులకు ధీటుగా మీరు నిలవాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ -మహబూబ్ నగర్

మెట్రో నగరాలలోని విద్యార్థులకు ధీటుగా మహబూబ్‌నగర్ విద్యార్థులు అన్నింట్లో సమానంగా ఎదగాలనే ఉద్దేశంతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను అందిస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని అప్పన్నపల్లిలోని మయూరి నర్సరీ దగ్గర గల కేశవరెడ్డి హైస్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే గారు తన సొంత నిధులతో 2డి, 3డి యానిమేషన్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పదవతరగతి వార్షిక పరీక్షలు ఇంకా 40 రోజుల సమయం మాత్రమే ఉందని,ఎట్టి పరిస్థితుల్లోనూ మీ సమయాన్ని వృధా చేయకుండా, కాలక్షేపం చేయకుండా చదువు పైన మీదృష్టి కేంద్రీకరించి పది తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. మహబూబ్‌నగర్ ను అన్ని రంగాల్లో ఫస్ట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. విద్యలో, క్రీడల్లో, ఉద్యోగాల్లో, ఉద్యోగ కల్పన లో మరియు చిన్నారులు క్రమశిక్షణలో , పెద్దలను గౌరవిం చడంలో మన మహబూబ్‌నగర్ ఫస్ట్ గా నిలవాలని ఆయన అన్నారు. అనం తరం పాఠశాల విద్యార్థులు మాట్లాడుతూ మాకు మీరు ఇచ్చిన ఈ ఆత్మీయ కానుక మాకు వార్షిక పరీక్షల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని, మేము కూడా చాలా కష్టపడి, ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధిస్తామని ఎమ్మెల్యే గారికి హామీ ఇచ్చారు. మాకు ఈ విలువైన డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరి యల్స్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు. అనం తరం పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నికృష్ణ, అకాడమిక్ ఇంచార్జీ చంద్రశేఖర్ రెడ్డి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, నాయకులు ఖాజా పాషా, మోతిలాల్, పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం శక్తిగా ఎదగాలి




నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఇందిరా మహిళా శక్తి ద్వారా సబ్సిడీపై స్త్రీ నిధి బ్యాంక్ రుణం ద్వారా అందించిన సంచార చేపల విక్రయ వాహనం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, మత్స్య శాఖ ద్వారా ఐ.కె.పి 60 శాతం సబ్సిడీ తో సబ్సిడితో 40 శాతం స్త్రీనిధి రుణం ఎస్.బి.ఐ బ్యాంక్ సంచార చేపల విక్రయ వాహనం ను కోయిల్ కొండ కు చెందిన కర్నె కవిత,(భర్త శ్రీ హరి) మంజూరు చేశారు. సంచార చేపల విక్రయ వాహనం యొక్క వివరాలు, వారు వాహనం ను ఎక్కడ , ఎలా ఉపయోగించుకుంటున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సబ్సిడిపై ఇచ్చిన ఇట్టి సంచార చేపల విక్రయ కేంద్రం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. లబ్దిదారురాలు శ్రీమతి కర్నె కవిత సబ్సిడీ పై వాహనం.లభించడంతో ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారిణి రాధ రోహిణి, ఎల్‌డిఎం.భాస్కర్ తదితరులు అన్నారు

## ప్రజావాణిలో ఫిర్యాదులు రాలేవు : ఎంపీడీవో



నవతెలంగాణ -నవాబ్‌పేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు ప్రజావాణిలో మండల స్థాయి అధికారులు హాజరు అయ్యారు కానీ ఏ ఒక్క శాఖకు సంబంధించిన ఫిర్యాదు అందలేదని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రజలకు ఏలాంటి సమస్యలు ఉన్నా మండల స్థాయిలో ప్రతి అధికారి సోమవారం ప్రజావాణిలో అందుబాటులో ఉంటారని తమ సమస్యలను నేరుగా సంప్రదించవచ్చు అని సూచించారు.ఏ శాఖకు సంబంధించిన సమస్యలపై అయిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ మండల డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి ఎంపీఓ బద్రు నాయక్ సూపరింటెండెంట్ గోవింద రెడ్డి ఏపీఎం జీవరత్నం ఏపీఓ జ్యోతి శాఖ విద్యుత్ ఏఈ సంతోష్ పంచాయతీ రాజ్ శాఖ ఆబ్కారీ శాఖ పోలీసు శాఖ అటవీ శాఖ శిశు సంక్షేమ శాఖ విద్యా శాఖ సంబంధించిన అధికారులు హాజరయ్యారు.

## టాలెంట్ టెస్ట్ విద్యార్థులకు బహుమతులందజేత




నవ తెలంగాణ మహబూబ్ నగర్

జాతీయ సైనిక దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్ నగర్ పట్టణం మెట్టుగడ్డ అర్.వి.ఎం.హాల్ లో బహుమతులు అందించారు.మండల స్థాయిలో ఎన్నికైన విద్యార్థులకు జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కాంపిటీషన్లో మొదటి స్థానంలో తరుణ్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్, గండిడ్,సునీత, కేజీబీవీ భూత్పూర్,.శివాని హన్వాడ వరుసగా రెండవ, మూడవ స్థానాల్లో బహుమతులను కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిపే ప్రవీణ్ కుమార్, ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ బాలు యాదవ్, జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనంద్, పద్మావతి, సాయిబాబా, షంషీర్, జనార్ధన్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జేకే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫింఛన్లు పంపిణీ



నవతెలంగాణ- నవాబ్ పేట

మండల కేంద్రంలో జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదరికంలో ఉన్న వృద్ధులు వికలాంగులకు 162 మందికి వంద రూపాయలు చొప్పున ఐదో నెల పింఛన్లు పంపిణీ చేశామని జెకె ట్రస్ట్ చైర్మన్ నరసింహ చారి అన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు జెకె ట్రస్ట్ తరపున ఐదో నెల పింఛన్లు 100 రూపాయలు చొప్పున పంపిణీ చేయడంతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కడకండ్ల నర్సింలు కూతురు శారీ ఫంక్షన్ లో పాల్గొని పట్టు వస్త్రాలు పంపిణీ చేశామని తెలిపారు .దీంతోపాటు మండల కేంద్రానికి చెందిన పోల్కల హనుమయ్య స్వర్గస్తులైనారని తెలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జేకే ట్రస్ట్ డైరెక్టర్ సుధాకర్ చారి, సభ్యులు పుట్టి ఆంజనేయులు నిరంజన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లి సాక్షిగా భక్తులను దోచుకుంటున్న వ్యాపారులు

- దోపిడి ఆపాలని ఆలయ ఈవోకు, చైర్మన్ కు లేఖ రాసిన భక్తులు,గ్రామ యువకుడు



నవతెలంగాణ-నవాబ్‌పేట

మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో కొబ్బరికాయల వ్యాపారి ఒక కొబ్బరికాయ 25రూపాయలు ఉండగా రెండు తీసు కోవాలని డిమాండ్ చేస్తూ రెండింటినీ 60రూపాయలకు అమ్ముతూ భక్తులతో అధిక ధరలు పెంచి దోచుకుంటున్నారని సోమవారం భక్తులు, గ్రామ యువ కుడు తానెం సత్యనారాయణ విడివిడిగా ఆలయ ఈవో నర్సింహులు, చైర్మన్ జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు రాశారు. కొబ్బరికాయలే కాకుండా లడ్డు, పులిహెూర పూజ సామాగ్రి తదతర తినుబండారాలకు అధిక ధరలకు కేటాయించి భక్తులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆలయ నిబంధనలు పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అమ్మవారిభక్తులను మోసం చేసే వ్యాపారులకు తగిన విధంగా గుణపాఠం చెప్పాలని ఆలయ కమిటీ చైర్మన్ ఈవో దృష్టికి తీసుకెళ్లి వెంటనే అలాంటి దౌర్జన్యం చేసే వారికి ఆలయ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో మద్యం అమ్మకాలను ఆపాలని కొట్లాటలు జరుగుతున్నాయని ప్రశాంతమైన దేవాలయ ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన వాటిని లేకుండా చూడాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత.

నవతెలంగాణ నవాబ్ పేట.

మండల పరిధిలోని తీగలపల్లి గ్రామానికి చెందిన చాకలి పద్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులను బరించి తాను నిరుపేద కుటుంబానికి చెందినానని సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం 60వేల చెక్కును మంజూరు చేసింది, అందే విధంగా తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన వల్యే జంగయ్యకు రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా చెక్కు అందుకున్న వారు మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండని,తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, పేదలకు అనారోగ్యాల సమయంలో ఆర్థికంగా ఆదుకుంటున్నందుకు, రాష్ట్ర ప్రభుత్వానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డికి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డిలకు ధన్య వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తీగలపల్లి ఆశన్న భీమయ్య నరెందర్,మండలసేవాదళ్ అధ్యక్షులు శ్రీకాంత్, మండల యువత ఉపాధ్యక్షులు వల్యే లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ ,నాయకులు కేశవులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, రమేష్ పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి చర్యలు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశం



నవతెలంగాణ - వనపర్తి

మున్సిపాలిటీలు, గ్రామాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి తీసుకో వాల్సిన అన్ని చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టరు ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్గుదొడ్లు శుభ్రం చేసే మాన్యువల్ స్కావేంజర్లు ఎవరైనా ఉన్నారా అని ఈ .డి. ఎస్సి కార్పొరేషన్ అధికారిని వివరాలు కోరగా అలాంటి వారు ఇప్పుడు జిల్లాలో ఎవరూ లేరని నివేదిక ఇచ్చారు. మున్సిపాలిటీల్లో, గ్రామాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఇచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా వర్తింపచేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, సురక్ష భీమా పాలసీలు తప్పనిసరిగా చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఈ. డి ఎస్సి కార్పొరేషన్ మల్లికార్జున్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి: కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి



ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన నియమ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత లో భాగంగా సోమవారం ఐ.డి.ఒ.సి నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ లో మండల స్థాయి మాస్టర్ ట్రైనర్ లకు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది తనకు తోచినట్లుగా వ్యవహరించడానికి వీలు లేదని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ పై జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ లు ఇచ్చే ఎన్నికల నిర్వహణ శిక్షణను బాగా అర్థం చేసుకొని మండల స్థాయిలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అందువల్ల శిక్షణ ఏ స్థాయిలో ఉన్న ఎలాంటి అనుమానాలు లేకుండా అన్ని నివృత్తి చేసుకోవాలని సూచించారు.మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ మండల ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహిస్తున్నందున బ్యాలెట్ బాక్సు ఏవిధంగా తెరవాలి, సీల్ ఏవిధంగా చేయాలి ఎన్నికల నిబంధనలు ఏవిధంగా ఉంటాయో ఫిజికల్ గా చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.పి. ఓ సురేష్, జడ్పి సీఈఓ యాదయ్య, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్, మండల ట్రైనర్లు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ జాబితా విడుదల



నవతెలంగాణ - వీపనగండ్ల.

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో సోమవారం రోజు ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన నియమావళి ఓటర్ లిస్ట్ జాబితాను ఎంపీడీవో శ్రీనివాసరావు నోటీస్ బోర్డ్ పైన అంటించారు. కార్యక్రమంలో ఏపీవో శేఖర్ గౌడ్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రసన్న, కార్యాలయ సిబ్బంది గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్కు ధర్నాకు ప్రజా సంఘాల కార్యకర్తలు నాయకులు



నవతెలంగాణ - వీపనగండ్ల

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకిస్తూ హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో చిన్నంబాయి మండలంలోని రైతు సంఘం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం డివైఎఫ్ఐ, ఎస్ ఎఫ్ఐ ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరే విధంగా రైతులు కార్మికులకు , కూలీలకు పేద ప్రజలకు వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. బడ్జెట్ పునర్ పరిశీలన చేసి ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దర్గా స్వామి రైతు సంఘం మండల అధ్యక్షులు వెంకటస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటస్వామి డివైఎఫ్ఐ నాయకులు అసరుద్దీన్ , జాంగిర్, మైబు ఎస్ఎఫ్ఐ నాయకులు భాను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పాన్‌గల్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థల మేలుకోసమేనని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఎం.బాల్య నాయక్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ప్రజా సంఘాల ధర్నా కు మండలంలోని తెల్ల రాళ్లపల్లి తాండ రేమద్దుల, తెల్ల రాళ్లపల్లి గ్రామాల నుంచి ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వెంకటయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, రైతు సంఘం మండల నాయకులు కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సాయిలు, మల్లేష్ తదితరులు తరలి వెళ్లారు.



## మహా పడి పూజలో కాంగ్రెస్ నాయకులు..

నవతెలంగాణ - పెబ్బేరు

మాజీ కౌన్సిలర్ ఎల్లస్వామి, శివస్వామి మాలదారణ వేసిన సందర్భంగా సోమవారం వారి స్వగృహం లో ఏర్పాటు చేసిన మహా పడిపుజ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూజ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు విజయ్ వర్ధన్ రెడ్డి, నాయకులు వెంకట్ రాములు యాదవ్, గంధం రంజిత్ కుమార్, రాములు యాదవ్, యుగేందర్ రెడ్డి, సత్యా నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ అదేశం

నవతెలంగాణ- వనపర్తి



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 46 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు వాసులకు పొజిషియన్ చూపించాలని రిలే నిరాహార దీక్షలు

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ముట్టడి, ఉద్రిక్తత
- ఎమ్మెల్యే హామీతో విరమణ








నవతెలంగాణ - ఆత్మకూరు

వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో గత మూడు రోజులుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పట్టణంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారికి పొజిషియన్ చూపించాలని,రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ముందుగా సోమవారం దీక్ష శిబిరం పాత బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయ ముట్టడికి పిలుపునివ్వడంతో, లబ్దిదారులు పార్టీ నాయకులు ర్యాలీగా వెళ్లారు. తాసిల్దార్ కార్యాలయ ముట్టడికే ప్రయత్నించగా అప్పటికే మోహరించిన పోలీసులు ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో ఆత్మకూర్, ,అమరచింత, మదనపురం పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఎస్సైలు, కానిస్టేబుల్, హోంగార్డులు, మహిళా కానిస్టేబుల్ తో తాసిల్దార్ కార్యాలయం చుట్టూ బార్కేట్లు ఏర్పాటు చేశారు. ఆందోళన కారులను లోనికి అనుమతి నిరాకరించడంతో బారి గేట్లు దూకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపు, నియంత్రణ చేశారు. దీనితో కొంత సేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.అక్కడే వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్, మండల కార్యదర్శి జీసస్ గోపి మాట్లాడుతూ.. అమరచింత పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదల కోసం 1998లో సర్వేనెంబర్ 586 1/2 లో 7.00 ఎకరాలు,587/2 లో 7.00 ఎకరాలు, 587/2/ఆ/2 లో 0.28 గుంటలు, 587/1 లో 0.9 గుంటలు ఇలా మొత్తం 14 ఎకరాల 37 గుంటల భూమిని 300 మంది కోరగా 280 మందికి ఒక్కొక్కరికి 0.02 సెంట్లు చొప్పున అప్పుడు అక్టోబర్ 31, 1997 లో పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ సర్వే చేసి పొజిషన్ చూయించలేదన్నారు.దీనితో అప్పటినుండి ఇప్పటివరకు అనేక సంవత్సరాల నుండి నిరంతరంగా లబ్దిదారులు ఆందోళన కార్యక్రమాలు చేస్తూనే ఉన్నట్లు వారు పేర్కొన్నారు. నూతనంగా మండలము, మున్సిపాలిటీ అయిన సందర్భంలో కూడా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించమని పొజిషన్ చేయించాలని అక్కడే కొద్ది మంది గుడిసెలు వేసుకొని ఉన్నారని వారు గుర్తు చేశారు. అట్టి భూమిలో 14 ఎకరాలలో నూతన మండల ఏర్పడినందున కొత్త ప్రభుత్వ కార్యాలయల నిమిత్తం 7 ఎకరాల భూమిని ప్రభుత్వానికి ఇచ్చుటకు అంగీకరించడం జరిగిందని, మిగతా భూమిని సర్వే చేసి లబ్దిదారులను గుర్తించి పట్టాలు ఇవ్వడం వారికి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై అనేకసార్లు ఇదివరకు ఎమ్మెల్యే గా పనిచేసిన చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దృష్టికి ఎన్నోసార్లు తీసుకుపోయినట్లు వారు పేర్కొన్నారు. అధికారులు కలెక్టర్లు, ఆర్డీవోలు ఎమ్మార్వో, దగ్గరికి ఎన్నోసార్లు ఆందోళన కార్యక్రమాలు చేసిన ఫలితం లేకపోవడంతో చివరికి తహసీల్దార్ కార్యాలయం ముట్టడికి కార్యాచరణ రూపొందించినట్లు వారు పేర్కొన్నారు. వంట వార్పు.తహసీల్దార్ ప్రాంగణంలో ధర్నా నిర్వహిస్తున్న ఆందోళనకారులు అక్కడే వంట మార్పు చేశారు, ఈ సందర్భంలో సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తహసీల్దార్ కార్యాలయం నందు కల్యాణ లక్ష్మి షాదీ, ముబారక్ చెక్కుల పంపిణీ నిమిత్తం రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన నేరుగా ఆందోళనకారుల దగ్గరకు వెళ్లి సంబంధిత నాయకులు నుంచి సమస్యను పూర్తిగా వినడం జరిగింది. ఈ సందర్భంగా అమరచింత పట్టణంలో ఇల్లు స్థలాల కోసం ఆందోళన చేస్తున్నారు పట్టణంలో గ్రామసభ నిర్వహించి నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి, ముందుగా స్థలాన్ని గుర్తించి చదును చేసి ,అందరితో నిజమైన లబ్దిదారులను గుర్తించి ప్లాట్లు లేని వారికి ప్లాట్లు వేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.దినికి ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ త్వరలోనే పట్టణంలో అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసి ,దాని ద్వారా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి ఇంటి స్థలాలు ఇవ్వడం, ఇండ్లు మంజూరు చేస్తామని హామీనిచ్చారు. దీనితో ఆందోళనకారులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఎం సీనియర్ నాయకులు మహమూద్, ఎస్ అజయ్, రమేష్, వెంకటేష్, శ్యాం సుందర్, నాయకులు, ప్లాట్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ల మార్పు, చేర్పులపై స్పందించండి

- జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ - వనపర్తి

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రతిపాదనలు చేసిన పోలింగ్ స్టేషన్ల వివరాలు పరిశీలించి ఏమైనా మార్పు చేర్పులు ఉంటే చెప్పాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వివరిస్తూ గ్రామ పంచాయతీల ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే పోలింగ్ స్టేషన్ల వివరాలు వెల్లడించడం జరిగిందని, గోపాలేపేట మండలంలోని జింకలబీడు గ్రామ పంచాయతీ, కొత్తకోట మండలంలోని కనిమెట్ట గ్రామ పంచాయతీల్లో ముసాయిదా పోలింగ్ కేంద్రాల వివరాలు ఇచ్చామన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఫిబ్రవరి 13న జరిగే రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగే సమావేశంలో చెప్పాలని సూచించారు. గోపాల్ పేట మండలం జింకలబీడు తాండా లో ప్రాథమిక పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు, అంగన్వాడి సెంటర్ లో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు. కొత్తకోట మండలంలోని కనిమెట్ట గ్రామ పంచాయతీలో అప్పర్ ప్రైమరీ స్కూల్ లో 10 పోలింగ్ కేంద్రాలు, అంగన్వాడి కేంద్రంలో రెండు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. వీటిలో ఏమైనా అభ్యంతరం ఉంటే చెప్పాలని సూచించారు.ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి సైతం ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను ఫిబ్రవరి 13న ప్రకటించడం జరుగుతుందని వాటిని పరిశీలించి అదేరోజు జరిగే రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో చెప్పాలని సూచించారు. శ్రీరంగాపూరు మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ ప్రతినిధి రాజేందర్ మాట్లాడుతూ శ్రీరాంగాపూర్ గ్రామ పంచాయతీలో ఒకే చోట పోలింగ్ కేంద్రాలు ఉండటం వల్ల ఓటర్లకు దూర భారం పడనుందని అందువల్ల వాటిని విభజిస్తే బాగుంటుందని అదనపు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అందుకు స్పందించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల జాబితా సందర్భంగా పరిశీలిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.పి. ఓ సురేష్, కాంగ్రెస్ నుండి రాజేందర్, యం. ఐ.యం నుండి రహీమ్, టి.డి.పి. నుండి కొత్తగొల్ల శంకర్, భారాస నుంచి సయ్యద్ జమీల్, బసపా నుంచి జి. భరత్, భాజపా నుంచి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న గణితావధానం



నవతెలంగాణ - పెబ్బేరు

విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు,ప్రముఖ గణితావధాని డా.అనంతప్ప శనివారం పెబ్బేరు మండలం కంచరావు పల్లి జడ్పీ హై స్కూల్ లో చేసిన గణితావధానం అందరినీ ఆకట్టుకుంది. కళ్ళకు గంతలు కట్టుకొని విద్యార్థులు చెప్పిన అరవై పేర్లను వరుస క్రమంలో,తిరోగమనంలో చెప్పడం అలాగే పేరు చెబితే ఆ పేరు వరుస సంఖ్య, వరుస సంఖ్య చెబితే దాని పేరును తడబాటు లేకుండా చెప్పడం అందరినీ ఆశ్చర్య చకితులను చేసింది. అంతే కాక మాయా గణితంలో భాగంగా కొన్ని అంకెలను చెప్పించి దాని జవాబు ముందే చెప్పడం విద్యార్థులను బాగా ఆకర్షించింది.ఈ సందర్భంగా డా. అనంతప్ప మాట్లాడుతూ సాధన చేయడం వల్ల ఇది అందరికీ సాధ్యమని వివరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు అయనను ఘనంగా శాలువా కప్పి సన్మానించారు.ఈనాటి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే.సరస్వతి, ఉపాధ్యాయులు శ్రీదేవి,నారాయణ రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజు, రాజేష్ బాబు, అనురాధ, సాయిరేణు,కృష్ణవేణి, ఫాతిమా, శైలజ, చైతన్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# -సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్ గా తీసుకోవాలి

- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి



నవతెలంగాణ - వనపర్తి

కొత్త గ్రామపంచాయతీలో ఈజీఎస్ పనులను చేయిస్తున్న సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని సీనియర్ మెట్ల వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ మెట్ల జిల్లా కమిటీ నాయకులు మాటాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆరేడు సంవత్సరాల క్రితం జనాభా ప్రతిపదికన కొత్త గ్రామ పంచాయతీలను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఆనాటి నుంచి, జాతీయ గ్రామీణ ఉపాధి హమీ చట్టం కింద వ్యవసాయ కూలీలకు పనులను కల్పిస్తూ ఉపాధి కార్యక్రమాలను , ఆడిట్ సందర్భంగా ఈజీఎస్ అధికారులకు సంబంధిత రిపోర్టులను అందజేస్తూ సీనియర్ మేట్లుగా పనిచేస్తున్నా మన్నారు. తమను ప్రస్తుత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ గా తీసుకోవాలన్నారు. వేతనము ఇవ్వాలని లేదా గ్రామ పంచాయితీల ద్వారా నెల నెలవారీగా కనీసం 10 వేల రూపాయలకు తగ్గకుండా వేతనం ఇవ్వాలని లేదా స్కిల్ మస్టర్ అయినా అందజేయాలని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా వ్యాప్తంగా కొత్త గ్రామ పంచాయతీలు 79, ఫీల్డ్ అసిస్టెంట్ ఖాళీ పోస్టులో పనిచేస్తున్న ఏడు గ్రామాలతో కలిప మొత్తం 86 జిపి లలో పనిచేస్తున్న సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని కోరారు. ఏడు సంవత్సరాల నుంచి కొత్త గ్రామ పంచాయితీలలో, ఖాళీలు ఏర్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ పంచాయతీలలో సీనియర్ మేట్లుగా ఎలాంటి ప్రతిఫలం లేకుండా, నిరుద్యోగ భారాన్ని మోస్తూ పనుల చేయించిన వారికి ఇప్పటికీ ఎలాంటి ప్రతిఫలం ఇవ్వకుండా వెట్టి చేయించుకోవడం బాగోలేదు అన్నారు. సీనియర్ మెట్ల కుటుంబాలు ఆర్థిక భారంతో ఆర్థిక అసమానతలతో తీవ్ర దారిద్రరేఖకు దిగువకు పడిపోతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్ గా తీసుకొని వేతనం ఇవ్వాలని వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెట్ల కమిటీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, కార్యదర్శి మమత ,ఉపాధ్యక్షులు నరసింహ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రాజు, భాస్కర్, మోహన్, కవిత, గాయత్రి, యు రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

**మదనాపురం :** సీనియర్ మేటిల సమస్యలను పరిష్కరించాలని మదనపురం మండలంలోని ఆయా గ్రామాల సీనియర్ మేటిలు సోమవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కొత్త గ్రామ పంచాయతీలో, ఈజీఎస్ కింద ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులు ఖాళీ అయిన జీపిలలో సీనియర్ మేట్లుగా ఉంటూ 6,7 సంవత్సరాల నుండి కూలీలకు పనులు కల్పిస్తున్న వారిని ఎఫ్ఏ లుగా తీసుకొని వేతనం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. వెంటనే ఉన్నత అధికారులు వారి సమస్యలను పరిష్కరించాలని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ మేటిల సంఘం అధ్యక్షులు శ్రీను నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు నరసింహగౌడ్, మండలంలోని సీనియర్ మేటీలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ వనపర్తి



వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండలం సోలీపూర్లో సీసీ రోడ్ నిర్మాణానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలని, అపరిశుభ్ర కాలనీలన్నీ సీసీ రోడ్లు నిర్మించి బాగు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోలిపురం రవీందర్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వెంకట్రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య శేఖర్ రెడ్డి, క్యామా రాజు, ఆగారం, ప్రకాష్, లక్ష్మారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో వంద ఉత్తీర్ణత సాధించాలి

నవ తెలంగాణ - వీపనగండ్ల



పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత విద్యార్థులు సాధిం చాలని ఎంఈఓ నర సింహ అన్నారు. మండల పరిధి లోని జెడ్పిహెచ్ఎస్ తూము కుంట, పిఎస్ తుంకుంట పిఎస్ నాగర్ల బండ తండా పాఠశా లలను సోమవారం ఎంఈఓ నరసింహ సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు సూచనలు సలహాలు ఇస్తూ మార్చి 21 నుండి ప్రారంభమై పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలని కోరారు. పాఠశాలలో నిర్వహించే రివిజన్ టెస్టులకు అందరూ విద్యార్థులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యా యులకు సూచించారు. ప్రాథమిక పాఠశాలలో గణితంలో, తెలుగులో, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.చదవడం, రాయడం తెలుగులో, ఇంగ్లీషులో మాట్లాడడం విద్యార్థులను పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు సీఆర్‌హెచ్ఎంలు కిరణ్ కుమార్ రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు ద్రోహం- బడా బాబులకు భోజ్యం




నవతెలంగాణ - వనపర్తి

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు ద్రోహం - బడా బాబులకు బోజ్యం ఏర్పాటు చేసిందని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు అన్నారు. హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర సోమవారం చేపట్టనున్న మహాధర్నాకు వనపర్తి ప్రజా సంఘాల నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల మహా ధర్నా హైదరాబాదు ఇందిరా పార్కు లో ఫిబ్రవరి 10న జరుగుతుందన్నారు. ఈ మహా ధర్నాకు పెద్ద ఎత్తున కార్మికులు రైతులు ,వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు ఇతర ప్రజానీకం పెద్ద ఎత్తున వనపర్తి జిల్లాలోని ప్రజా సంఘాల కార్యకర్తలు వెళ్తామని అన్నారు. కేంద్ర బడ్జెట్ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు, బడా బాబులకు అనుకూలంగా ఉందని ఈ బడ్జెట్ ప్రజలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. పేదలు పనిచేసే ఉపాధి హామీకి రెండు లక్షల కోట్లు కేటాయించాలని అనేక ఉద్యమాలు నిర్మించిన ,మున్సిపల్ పట్టణాలకు విస్తరించాలని కోరారు. 200 రోజులు పని కల్పించాలని, కూలి పెంచాలని ఉద్యమిస్తుంటే బడ్జెట్లో 3000 కోట్లు కోతపెట్టారని అన్నారు. రైతు లకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎం ఎస్ పి చట్టం తెచ్చేది లేదని, అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో స్పష్టం చేశారు. రైతన్నలను మార్కెట్ శక్తులకు దోపిడీకి వదిలేసిందన్నారు. ఎరువుల సబ్సిడీలో 11 వేల కోట్ల రూపాయలు కోతబెట్టిందన్నారు. వ్యవసాయ రంగానికి 10,000 కోట్ల రూపాయలు కోత పెట్టిందన్నారు. భారతీయ భీమా రంగంలో 100 శాతం ఎఫ్డిఐ ప్రకటించి విదేశీ కార్పొరేట్ల చేతుల్లోకి పెట్టేందుకు సిద్ధమైందన్నారు. దేశ ప్రజల పొదుపుని స్వాహా చేసేందుకు విదేశీ కంపెనీలకు అప్పగించడం దేశభక్తి కాదని విదేశీ భక్తి అన్నారు. విద్యుత్తు రంగాన్ని కూడా ప్రైవే టీకరించాలని ప్రతిపాదించారు. విభజన హామీలు నెరవేర్చ లేదన్నారు. వెనుకబడిన జిల్లాలకు ఎటు వంటి కేటా యింపులు లేవన్నారు. తెలంగాణకు తలమానికంగా ఉన్న సింగరేణి సంస్థకు కేటాయించాల్సిన బొగ్గు బ్లాక్లను వేలంపాటలు అమ్మకానికి పెడుతూ సంస్థలు దివాలా తీయించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారన్నారు. విద్యుత్తు ఇతర కీలక రంగాలను ప్రైవేటు పరం చేసేందుకు సంస్కరణను పాటించే రాష్ట్రాలకు కేంద్రం నుండి అదనంగా నిధులు ఇస్తామని బడ్జెట్ ప్రసంగంలో ప్రకటిం చారని గుర్తు చేశారు. ఈ బడ్జెట్ కు వ్యతిరేకంగా మహాదాత నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్, ఐద్వా జిల్లా అధ్యక్షులు సాయిలీల, సిఐటియు జిల్లా నాయ కులు కృష్ణయ్య, బాలస్వామి ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు మధు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఉమా, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి. మహేష్,కేవీపీఎస్ నాయకులు ఎల్. బిసన్న సిఐటియు నాయకులు రత్నయ్య మన్యం తదితరులు మహా ధర్నాకు తరలి వెళ్లారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి.

నవతెలంగాణ - ఆత్మకూరు




ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులు గత కొన్ని రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం ఆరో రోజు కొనసాగింది ఈ సందర్భంగాకార్మికులతో చర్చలు జరిపిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరి నారాయణ. ఆందోళన విరమించిన ఆసుపత్రి కార్మికులు. ఆత్మకూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు 9 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి.శ్రీహరి, జిల్లా కార్యదర్శి మోష ఆస్పత్రి బ్రాంచ్ యూనియన్ నాయకులు కార్మికులు సత్తార్ బాలరాజ్ అరుణ్ మోహిన్ పార్వతమ్మ చెన్నమ్మ నాగమ్మ బాలకిష్టమ్మ శైలజ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | ఫిబ్రవరి 11, 2025 | www.navatelangana.com

## క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహాయం.

• నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచిపూల రాజేష్ రెడ్డి



**నవతెలంగాణ పెద్దకొత్తపల్లి**

యువత ఆటల పట్ల ఆసక్తిని పెంచు కొని పట్టుదలతో ఆడాలని క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచిపూళ్ల రాజేష్ రెడ్డి యువతకు సుదించారు. సోమవారం మండల కేంద్రంలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో జాతర, బూలీల సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సౌజన్యంతో జరుగుతున్న ఆటల పోటీలకు ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచిపుల్ల రాజేష్ రెడ్డి హాజరై మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తో కలిసి కబడ్డీ ఆటను ప్రారంభించి వారు కూడా కబడ్డీ ఆట ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతోపాటు పాటలను కూడా ప్రాముఖ్యత ఇవ్వాలని, చదువు ఎంత ముఖ్యమో మాటలు కూడా అంతే ముఖ్యమని వారు అన్నారు. యువత చేడుదారి పట్టకుండా డ్రింక్స్ డ్రగ్స్ కు అలవాటు పడకుండా చదువు ఆటల పట్ల సమయానికి కేటాయించి గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా నాగపురి విష్ణు, సింగిల్ విండో అధ్యక్షులు బుడుగు శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ యువ నాయకుడు దండు నరసింహ, ఎంపీటీసీలు ప్రతాపరెడ్డి రవికుమార్, సర్పంచులు వి సత్యం పగడాల చిన్నయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రావు మేకల చంద్రయ్య, యువ నాయకులు గుమ్మ కొండ, రమేష్, రాకేష్, శంకర మేకల మల్లేష్, కొల్లే విష్ణు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పున ప్రతిష్ట మహోత్సవాలు



**కోడేరు** : .మండలంలోని రాజాపూర్ గ్రామంలో సోమవారం సీతా రామాంజనేయ స్వామి దేవాలయంలో విద్యా గణపతి, రామలింగేశ్వం స్వామి, నాగదేవత పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు యంత్రస్థాపన, ప్రాణ ప్రతిష్టాపన విద్యా గణపతి, రామలింగేశ్వర స్వామి, నాగదేవతల పున ప్రతిష్ట కార్యక్రమం అర్చకులు శరత్ చంద్ర, పవన్, శ్రవణ్, సంతోష్, భాస్కర శర్మ పండితులు మంత్రోచ్చారణ చేస్తూ విగ్రహాలను ప్రతిష్టించారు. భక్తిశ్రద్ధలతో ప్రజలు జైశ్రీరామ్, ఓం నమో శివాయ అంటూ నినాదాలతో రాజాపూర్ గ్రామంలో మారుమురోగించారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ చీకిరాల పద్మ పట్టాభి(వి6 వెలుగు రిపోర్టర్) దంపతులను ఆలయ కమిటీ సభ్యులు శాల్వతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



**నవతెలంగాణ-తెలకపల్లి**

మండల పరిధిలోని రామ గిరి గ్రామంలో రామ కొండపై వెల సిన కొలిచేవారికి కొంగు బంగారం కోరికలు తీర్చే సీతా రాముల కల్యాణోత్సవం సోమ వారం అంగరంగ వైభ వంగా వేద పండితుల ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కే.రాజేష్ రెడ్డి పాల్గొని సీతారాములకు తలంబ్రాలు పోసి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన పెంపొందించుకొని భక్తి భావం మంచి గుణాలు పొందాలని కోరారు. వేద పండితులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, నిరంజన్, ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ ట్రస్మా ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్

**నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్**



కొల్లాపూర్ తాలూకాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ లో కొల్లాపూర్ తాలూకాలో ఉన్న 30 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా సైన్స్ ఫెయిర్ ని మూడు కేటగిరీలుగా విభజించడం జరిగింది. 8, 9, 10,వ తరగతులను సీనియర్ కేటగిరి గాను , 6, 7,వ తరగతులను జూనియర్ కేటగిరి గాను మరియు 3,4, 5,వ తరగతులను సబ్ జూనియర్ కేటగిరీలుగా విభజించడం జరిగింది. ఒక్కో స్కూల్ నుంచి ఒక్కో కేటగిరి నందు రెండు ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కేటగిరిల లో అత్యుత్తమంగా తయారుచేసిన ప్రయోగాలకు బహుమతులు అందజేశారు. ఈ సైన్స్ ఫెయిర్ కి "ట్రస్మా" రాష్ట్ర అధ్యక్షులు "సాదుల మధుసూదన్" ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి కొల్లాపూర్ ట్రస్మా అధ్యక్షుడు రఘుపతి రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కారంచేడు రామానుజం, నాగర్ కర్నూల్ జిల్లా ట్రెజరర్ వెంకటేష్, కొల్లాపూర్ జనరల్ సెక్రెటరీ నయీమ్, ట్రెజరర్ శివ కుమార్, భగవాన్‌గౌడ్, ప్రహ్లాద్, శ్రీధర్‌గౌడ్ ,కరస్పాండెంట్లు హాజరయ్యారు.

## ఘనంగా సూర్య ప్రతాప్ గౌడ్ పుట్టినరోజు వేడుక

**నవ తెలంగాణ- పెద్ద కొత్తపల్లి.**

మండల పరిధిలోని మరికల్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మడ్డి ఇమాన్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ఎంపీపీ జన్మదిన వేడుకలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మడ్డి ఇమాన్ గౌడ్ మాట్లాడుతూ జనహృదయనేత, పిలిస్తే పలికే, ఆపద అంటే ముందుండే వ్యక్తి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అని ఆయన అన్నారు. అనంతరం పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడి పిల్లలకు, వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుట్ట కృష్ణవేణి రాములు,హబీబ్ నరేంద్ర చారి, బీరం రవీందర్ రెడ్డి, చంద్రారెడ్డి,దాసరి వెంకటస్వామి, మారేడు నారాయణ, శవకుల శ్రీను,డాక్టర్ నిరంజన్, ఎండి నిరంజన్, బడే పాషా,పుట్ట చిన్నయ్య, బొల్లె రాములు, గాజుల కురుమయ్య గద్ద వెంకటయ్య, బింగి పర్వతాలు,ఏడుపుల లక్ష్మణ్, కావలి నరేష్, నక్క స్వామి, పబాల శ్రీను, లచ్చ గౌడ్, ఆనంద్ గౌడ్, వెంకటయ్య, చాకలి శేషయ్య, మనమోని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కాకి లింగం గౌడ్ దేవరపాగా హుస్సేన్ శివ స్వాములు చికొండ్రా మల్లేష్ కుమ్మరి కాశన్న ప్రశాంత్ శ్రీకాంత్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆరాధ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి..

**నవతెలంగాణ వెల్దండ**



వెల్దండ మండల పరిధిలోని చోక్కనపల్లి గ్రామానికి చెందిన కొమ్ము రమేష్ రజిత దంపతుల కుతూరు ఆరాధ్య గత వారం క్రితం తం మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ గురుకుల పాఠశాలలో చదువుతూ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. మృతి చెందిన ఆరాధ్య కుటుంబాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్ తో కలిసి ఆదివారం పరామర్శించి ఓదార్చారు.ఆరాధ్య మృతి సమసమాజానికి తీరనిలోదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఆరాధ్య మృతి పై విచారణ జరిపించి కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ కార్తీక్ కుమార్ , మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, వెంకటయ్య గౌడ్, తిరుపతి రెడ్డి, ఎర్ర శీను, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చారకొండ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని ధర్నా

• ఒక్కో కుటుంబానికి 50 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి
• బాధితులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా
• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

**నవతెలంగాణ -కల్వకుర్తి**

చారకొండ మండల కేంద్రానికి చెందిన నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ చారకొండ మండల కేంద్రంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా అడ్డంగా ఉన్న ఇండ్లను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అక్రమంగా 29 ఇండ్లను జెసిబి లతో నేలమట్టం చేయడంతో పేదలంతా దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు వెంటనే నూతన ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారి బైపాస్ బాధితులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా హఠాత్తుగా వచ్చి అధికారులు, పోలీసు భారీగా మోహరించి వారి ఇండ్లను నేలమట్టం చేశారని అన్నారు. కనీసం తమ ఇంట్లో ఉన్న సామాన్లను తీసుకోవడానికి సమయం ఇవ్వండి అని అడిగినా ఇవ్వకుండా దౌర్జన్యంగా నిర్దాక్షిణంగా కూల్చివేశారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన నష్టపరిహారం బాధితులకు ఏమాత్రం సరిపోదని వారికి ఇచ్చిన పరిహారం కనీసం 100 గజాల జాగా కూడా రాని దుర్మార్గమైన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం బాధితులకు ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని నిర్వాసితులకు 50 లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి బాలస్వామి గుంపల్లి అశోక్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న బాధితులురాజు, కిరణ్, అనిల్ సండూరి నరేష్, , అలివేలు శిరీష, గిరిజ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేస్తా : ఎమ్మెల్యే

**నవతెలంగాణ- వంగూరు**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. సోమవారం వంగూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపట్టిన విధంగా ఇల్లు నిర్మించుకుంటే 5 లక్షల వ్యయంతో ఇల్లు నిర్మాణం



పూర్తి అవుతుందని అన్నారు. ప్రతిపక్షాల మాటలు విని నష్టపోవద్దని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు పింఛన్లు కళ్యాణ లక్ష్మి తరహా అన్ని సంక్షేమ పథకాలను ప్రజల మధ్యకు తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీ మోహన్ ఎంపీడీవో బ్రహ్మచారి డిటి వెంకటరమణ వ్యవసాయ కమీషన్ మెంబర్ సభ్యులు కేవీయన్ రెడ్డి కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ పండిత్ రావు ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ అచ్చంపేట అసెంబ్లీ యూత్ అధ్యక్షులు క్యామ మల్లయ్య అల్వాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి యాదగిరి రంగారావు శంకర్ యాదవ్ వేమారెడ్డి జపాల్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో మండల రైతుల ఫిర్యాదు



**నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి.**

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నాగర్ కర్నూల్ జిల్లా రైతుల పంటపొలాల గుండా నూతనంగా నిర్మిస్తున్న 765కేవి డి /సి లైన్ (కర్నూల్ - రంగారెడ్డి) వల్ల పంట భూములు నష్టపోతున్న రైతులకు సరైన నష్టపరిహారం పొందడం గురించి రైతులు సోమవారం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమరేందర్ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సాతాపూర్,, పెద్దకొత్తపల్లి, పెద్దకారుపాముల , అనంతసాగరం, గట్టురాయిపాకుల గ్రామాల అందజేసినట్టు రైతులు తెలిపారు.డిమాండ్లు కరెంటు టవర్ నిర్మిత భూమికి నష్టపరిహారం ఇప్పుడు ఉన్నదానికంటే పెంచి ఇవ్వాలి. 765 కెవి తీగల కింద భూమికి కూడా నష్టపరిహారాన్ని ఇవ్వాలి. పోతున్న మామిడి చెట్లకు 20 ఏళ్ల కిందటి రేటును కాకుండా రేటును ప్రస్తుత మార్కెట్ ప్రకారం పెంచి ఇవ్వాలి జాతీయ రహదారి పక్కల ఉన్న భూములకు నష్టపరిహారాన్ని కనీసం 50 శాతం ఎక్కువ ఇవ్వాలి రైతులు డిమాండ్లను వినతి పత్రంలో పొందుపరినట్లు రైతులు తెలిపారు. రైతులు బద్దుల ప్రవీణ్ యాదవ్, రవి, విష్ణు, బెల్లె వెంకట్ స్వామి యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ త్వరగా చేయాలి

- అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి.



**నవతెలంగాణ కొల్లాపూర్ రూరల్**

కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి మండల ప్రాథమిక సహకార సంస్థ ( సొసైటీ ) లో 1400 మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారు. అయితే రెండు లక్షల రుణమాఫీకి అర్హత కలిగిన 499 మంది రైతుల రుణమాఫీ కాకపోవడం వలన రైతులు అప్పులు కట్టలేక కొత్త అప్పు తెచ్చుకోలేక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. గతంలో ఎమ్మార్వో కి , ఆర్డీవో కి వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. కాబట్టి ఈ రోజు అఖిల పక్ష రాజకీయ నాయకులు, రైతులు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలమూరి నిరంజన్ ( మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ), టిఆర్ఎస్ నాయకులు ఆకునమోని దర్గయ్య, కొమ్మ గోపాల్, బిజ్జుల శేఖర్ రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి, గడ్డం శ్రీరాములు, సాయి ప్రకాష్, నాయకులు శేవ్వ శరమంద, ఉడుత నాగరాజు, గనమోని ఆంజనేయులు, పూజరి రంగస్వామి నలవెల్లి సత్యం, రైతులు గడ్డం కురుమయ్య దాసరి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్**

మండలంలోని రామగిరి సీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం జరిగిన కళ్యాణ మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. పలువురు నాయకులతో కలిసి దేవాలయానికి చేరుకున్న ఆయన సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించారు. అనంతరం దేవాలయం నిర్వాహకులు ఎమ్మెల్యే కసిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రామగిరి సీతారామచంద్రస్వామి దేవాలయం లో కళ్యాణం మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం అభినందనీయమని ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి బదిలీ రద్దు చేయాలని యువత వినతి



**నవతెలంగాణ-ఉప్పునుంతల**

ఉప్పునుంతల మండలం రాయిచేడు గ్రామంలోని యువకులు పంచాయతీ కార్యదర్శి బదిలీని రద్దు చేయాలంటూ సోమవారం మండల కేంద్రం కార్యాలయలో ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.. ఆరు నెలలుగా గ్రామపంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ కురుమయ్య గ్రామంలో ప్రజల అవసరాలకు త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుద్ధంపట్ల ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని వేళలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామంలో సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాన్ని ప్రథమ పదంలో నడుపుతున్న పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయొద్దంటూ గ్రామంలో ప్రజలకు, రైతులకు, యువతకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరికి అర్థం అయ్యే విధంగా చెప్పుతూ విధులలో కొనసాగుతూ ప్రజల మన్నెలు పొందిన కార్యదర్శిని బదిలీని రద్దు చేయాలని యువకులు ఎంపీడీవో కార్యాలయానికి పెద్ద సంఖ్యలో చేరుకొని రాతపూర్వకంగా వినతి పత్రం ఎంపీడీవో మోహన్ లాల్ కు అందజేశారు. పంచాయతీ రాజ్ శాఖ నిబంధనలా ప్రకారం పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. కార్యక్రమంలో గోరటి శ్రీనివాసులు, గుండమోని జగదీష్, మొగిలి అంజి, ఎత్తపు మధు, శ్రీను నాయక్, చింతల రమేష్, రంజిత్ కుమార్, ప్రశాంత్, దామ్మెర్ల రవి, గొడుగు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలు కుటుంబాలను పరామర్శా

**నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్**

కొల్లాపూర్ మండలం యన్మన్ బెట్ల గ్రామం లో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వివిధ కుటుంబాలను పరామర్శించిన అలంపూర్ సురేందర్ రావు. బీఆర్ఎస్ నాయకులు మంచాల పుష్ప రాముడు అనారోగ్య సమస్యతో ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు.విషయం తెలుసుకున్న సురేందర్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా సదర్ల పద్మమ్మ కాలు విరగడంతో ఆమె కూడా శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న సురేందర్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ రావు మాట్లాడుతూ ఇరువురి కుటుంబాలకు ఎల్లవేళలా బీ ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, వెంకటయ్య, రామకృష్ణ, గాలయ్య, సత్యనా రాయణ, ఆటో రాముడు, పెద్ద రాముడు, మల్లయ్య రాముడు, బోరింగ్ రాముడు, బాలస్వామి, ఎల్లయ్య, జోళ్ల బాలకృష్ణ, హైదరాలి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గరుడు స్తంభ ప్రతిష్ట

**నవతెలంగాణ పెంట్లవెల్లి**



మండల కేంద్రంలో గరుడు స్తంభ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. గరుడు స్తంభ మహోత్సవ కార్యక్రమంలో వందలకొద్ది భక్తజనం పాల్గొని కార్యక్రమాని విజయవంతం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు లో వ్యక్తికి రిమాండ్

**నవతెలంగాణ- తాడూరు**

తాడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో భోగరాజు సురేష్ తండ్రి వెంకటయ్య 30 సంవత్సరాలు, వృత్తి:జెసిబి ఆపరేటర్, నివాసం: పులిజాల గ్రామం నాగర్ కర్నూల్ మండలం వ్యక్తికి తేదీ 10.02.2025 ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్, నాగర్ కర్నూల్ మెజిస్ట్రేట్ పుట్ట మౌనిక 2500 జరిమానా, ఐదు రోజులపాటు రిమాండ్ విధించడం జరిగిందని ఎస్సై గురు స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం...



**నవతెలంగాణ - తిమ్మాజిపేట**

మండలంలోని మారేపల్లి గ్రామానికి చెందిన నిల కృష్ణయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు నేరాలపల్లి మనోహర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి సంతాపం తెలిపి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా అంత్యక్రి యలకు నిమిత్తం కుటుంబ సభ్యు లకు రూ. 5వేలు ఆర్థిక సహాయన్ని అందించారు. గ్రామస్తులు వున్నారు.

## పేదల ఇండ్ల నిర్మాణానికి ఇసుక అనుమతి ఇవ్వండి.

**నవతెలంగాణ- వెల్దండ**

పేదల ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుక అనుమతులు ఇవ్వాలని వెల్దండ మండల నాయకులు సోమ వారం తహహసిల్దార్ కార్తీక్ కుమార్ కు వినతి పత్రం అంద జేశారు. ఇండ్ల నిర్మాణానికి అవస రమైన ఇసుక అనుమతులు లేకపోవడంతో వ్యాపారులు బ్లాక్ మార్కెట్లో పేదలకు అధిక రేటుకు ఇసుక విక్రయిస్తున్నారని వారు వినతిలో పేర్కొన్నారు. పేదల కష్టాలను గుర్తించి రెవిన్యూ శాఖ తరపున ఇంటి నిర్మాణం చేసుకునే ప్రతి లబ్దిదారునికి ఇసుక అనుమతి ఇవ్వాలని వారు వినతిల కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురిమిద్ద యాదగిరి , ఆచారి మిత్ర మండల అధ్యక్షుడు పరమేష్ గౌడ్, చక్రవర్తి, రామస్వామి తదితరులు ఉన్నారు.

## శివుని గుట్ట ఆలయ నిర్మాణాలకు దాతల సహకారం..



**నవతెలంగాణ- వెల్దండ**

వెల్దండ మండల కేంద్రం పరిధిలోని శివుని గుట్ట లో ఆలయ నిర్మాణాలకు వెల్దండ మండల కేంద్రానికి చెందిన చెట్ల ధనంజయ రూ. 35 వేల విరాళం, కానుగుల ప్రసాద్ రూ .23.వేలు,ఠాగూర్ గోవర్ధన్ సింగ్‌రూ.11 వేలు , పూర్తి శివ కుమార్ రూ. 10 వేలు , చెట్ల చెన్నయ్య రూ. 5 వేలు విరాళాలు అందజేశారు. దాతల సహకారంతో అలానే నిర్మాణం అతి త్వరలో పూర్తి చేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీపీ

**నవతెలంగాణ పెద్దకొత్తపల్లి.**



మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ భూ లీల సమేత వెంకటేశ్వర స్వామిని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, సింగిల్ విండో అధ్యక్షులు భూడుగు శ్రీనివాసులు, మాజీ సర్పంచులు వి సత్యం, పగడాల చిన్నయ్య, ఎంపీటీసీలు రవికుమార్ ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకలు గుమ్మకొండ రమేష్, ఇమాన్ గౌడ్, ముచ్చపోతు శంకర్, ఇరగదిండ్ల మల్లేష్, మేకల మల్లేష్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-తెలకపల్లి**

మండల కేంద్రంలోని హమాలి కార్మికుడిగా పనిచేస్తున్న బి. చిన్నయ్య రెండు రోజుల క్రితం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి సోమవారం మండల కేంద్రానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, పార్టీ టౌన్ అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ బాల గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె పర్వతాలు, నాయకులు శారదా, రామకృష్ణ, బంధువులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్



**నవ తెలంగాణ - నారాయణ పేట**

ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా సోమవారం వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ దరఖా స్తుదారుల నుంచి స్వీకరించారు. మొత్తం 4 ఫిర్యాదులు వచ్చినట్లు తెలి పారు. వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించ వలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐ, ఎస్ఐలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలా ంటి సమస్యలున్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారు లకు సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచ రాదని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో సీఐ,ఎస్ఐ లతో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధు నాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతు న్నాయని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## నేడు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**నవ తెలంగాణ - ఊట్కూర్/ క్రిష్టా**

ఊట్కూర్, క్రిష్టా మండలకేంద్రాల్లోని రైతు వేదికల్లో మంగళవారం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి , క్రిష్టా తహసీల్దార్ బీ. వెంకటేశ్ సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలి పారు. ఊట్కూర్ మండల కేంద్రాలలోని రైతు వేదిక భవనంలో సాయంత్రం 4:00 గంటలకు కళ్యాణ లక్ష్మి 111, షాదీ ముబారక్ 25 చెక్కులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. క్రిష్టా మండలకేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 10గంటలకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం




**నవతెలంగాణ - నారాయణపేట**

ప్రాణాపాయ స్థితిలో ఉన్న గర్భిణీకి యువ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసినట్లు నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ జిల్లా ప్రెసిడెంట్ ప్రవీణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే జిల్లా కేంద్రానికి చెందిన అనిత ప్రసవం కోసం ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రి లో అడ్మిట్ అయ్యారు. డాక్టర్ల పరీక్షల అనంతరం రక్తహీనత ఉన్నదని డాక్టర్లు తెలపడంతో అనిత కు రక్తం తక్కువగా ఉందని తెలపడంతో వెంటనే ఓ పాజిటివ్ రక్తం కావాలని డాక్టర్లు తెలపడంతో ఓ పాజిటివ్ రక్తం కోసం కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతుండగా స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించడంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ జిల్లా కేంద్రానికి చెందిన వెంకటప్పతో సాటి మనిషి ప్రాణాల్ని కాపాడాలని మానవత్వంతో రక్తదానం చేయించి మహిళా ప్రాణాలకు అండగా నిలిచారు. కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ మెంబెర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, మెంబెర్స్ రమేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతీ విగ్రహాల ప్రతిష్టాపన



**నవతెలంగాణ - మరికల్**

మరికల్ మండలకేంద్రంలో 167వ జాతీయ రహదారి పక్కన శ్రీ సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ఉత్సవాలను సోమవారం సరస్వతి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేద పండితుల మంత్రచరణలతో గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షబంధనం, యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన, జలధివాసం, తీర్థ ప్రసాద, వితరణ, సర్వతోభద్ర, వాస్తు క్షేతపాలక, నవగ్రహ పంటపారాధన , విగ్రహాలకు మహాస్థాపనములు హోమం, విగ్రహ ఊరేగి ంపులు, ధాన్యాదివాస ఫల పుష్ప హిరణ దివాసం, యంత్రస్థాపన, మూర్తి స్థాపన, ప్రాణం ప్రతిష్ట, కలశ, కుంభం, దవ్యదర్శన, పూర్ణహుతి, ప్రథమరాదన వేద ఆశీర్వచనములు ధన, తన , వాస్తు రూపంలో పూజలు నిర్వహించారు. సరస్వతి కమిటీ ఆధ్వర్యంలో కుంభం శివ కుమార్ రెడ్డిని శాలువాతో సన్మాని ంచారు. అనంతరం తీర్థ ప్రసాదంలు, భక్తులు సరస్వతి కమిటీ నాయకులు, మహిళలు అందుకే గల సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యమోహన్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ రాజమూరు కొండారెడ్డి, అనిమిరెడ్డి, వీర బసంత్, మోహన్ రెడ్డి, రాజేష్, కే కృష్ణయ్య, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## నేడు మారెమ్మదేవి .. ఆలయ శిఖరం ప్రారంభోత్సవం

**నవతెలంగాణ - క్రిష్టా**

మండలంలోని తంగడిగి గ్రామ దేవతా మారెమ్మ దేవి ఆలయ శిఖరంను మంగళవారం పునఃప్రతిష్టాపన చేసి ప్రారంభిస్తున్నట్లు గ్రామస్తులు సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం గ్రామ దేవతకు కృష్ణానది నుంచి నీరు తెచ్చి శుద్ధి చేసి దేవి విగ్రహాన్ని, శిఖరాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి, కలశ స్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి నుంచి బోనాలను తీసుకువచ్చి గ్రామ దేవతకు నైవేద్యం సమర్పించి మొక్కుబడులను చెల్లించు కుంటున్నట్లు తెలిపారు, రాత్రి 9:30 గంటలకు దేవి పురా ణం అనే బయలు నాటకం ఉంటుందని తెలిపారు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఎంపీటీసీల వారీగా ఓటర్ జాబితా విడుదల



**నవ తెలంగాణ - ఊట్కూర్**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమ వారం ఎంపీడీవో ధనుంజయ గౌడ్ సమక్షంలో మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలోని 16 ఎంపీటీసీ స్థానాలకు సంబం ధించిన ఎంపీటీసీ స్థానాల వారీగా ఓటర్ జాబితాను విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో మండల పరిషత్ కార్యాలయం అధికారులు , సిబ్బంది, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన నారాయణపేట ఎమ్మెల్యే



**నవతెలంగాణ - నారాయణపేట**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సోమవారం నారాయ ణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణపేట నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలు, నిధులు మంజూరు తదితర పనుల విషయాల పై చర్చిం చినట్లు తెలి పారు. మంత్రి సానుకూలంగా స్పందించి వ్యవసాయ శాఖ పరిధిలోని అభివృద్ధి పనులకు నారా యణపేట నియోజకవర్గానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# 'పది'లో వందశాతం ఉత్తీర్ణతకు కసరత్తు

- మంచి ఫలితాలు సాధించే దిశగా అడుగులు
- విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- పరీక్షలపై అవగాహన



**నవ తెలంగాణ - ఊట్కూర్**

పదో తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుం డడంతో పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని లక్ష్యంతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కసరత్తు చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ సైతం ప్రత్యేక కార్య చరణ రూపొందించి అమలయ్యేలా చర్యలు తీసు కుంటుంది. మండలంలో గతంలో కొన్ని ప్రభుత్వ పాఠశా లలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఈ సారి అన్ని ప్రభుత్వ పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు జిల్లాలోని అగ్రస్థానంలో నిలిపిందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తు న్నారు వచ్చే నెలలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు లక్ష్యంగా ప్రధానో పాధ్యా యులు, ఉపా ధ్యాయులు ముందుకువెళ్తున్నారు. మండలంలో 9 జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలు, కేజీవీబీ, గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వీటిలో దాదాపు పదవ తరగతి విద్యార్థులు విద్యార్థినీలు 498 మంది చదువుకుంటున్నట్లు సమాచారం. 498 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు సిద్ధమ వుతున్నారు. మండలంలోని అన్ని జెడ్పీహెచ్ఎస్, కేజీవీబీ, గురుకుల పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు. పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగం గానే చిన్నపొర్ల గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో 73 మంది పదవ తరగతి విద్యా ర్థులు ఉన్నారు. ఉపాధ్యాయులు వీరిపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 9:30 వరకు సాయంత్రం 4.15 నుంచి 5.15 వరకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వ హించి పరీ క్షలకు దోహదపడేలా టెస్టులు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలు విద్యార్థులకు ఎంతో దోహదప డుతాయని పాఠశాల ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ పేర్కొంటున్నారు. ఈ నమూనా పరీక్షలకు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధిస్తామని విద్యార్థులు సైతం ధీమా వ్యక్తం చేస్తు న్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఆయా సబ్జెక్టులపై పరీక్షలు నిర్వహిస్తూ ఏ సబ్జెక్టులు విద్యా ర్థులు వెనుకబడి ఉన్నారో ఆ సబ్జెక్టులో రాణించేందుకు ఉపా






ధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే విద్యార్థులకు ఆయా సబ్జెక్టులపై సులభంగా అర్థమయ్యేలా ఉపాధ్యా యులు అవగాహన కల్పిస్తున్నారు.

**పరీక్షలపై విద్యార్థులకు అవగాహన..**

రాబోయే పరీక్షలు ఎలాంటి భయం లేకుండా రాసేం దుకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తు న్నామని ఉపా ధ్యా యులు అంటున్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు.. ప్రస్తు తం మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం సమ యంలో సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు, టెస్టులను నిర్వహి స్తు న్నారు. విద్యార్థులకు ప్రిపరేషన్ అయినా ప్రశ్నలు అడగ డంతో పాటు పరీక్షలను నిర్వహిస్తున్నారు. పిల్లల్లోని ప్రతిభ అంచనా వేయడానికి సిలబస్ తో ప్రాక్టీస్ పరీక్షలు నిర్వహి స్తున్నారు. పదిపరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీ ర్ణత సాధిస్తారని ఉపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**విద్యార్థులకు అల్పాహారం..**

అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలతో ముందుకు వెళు న్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహణలో భాగంగా పాఠ శాలల పని వేళలు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 .15 గంటల వరకు కొనసాగుతుంది. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నేపథ్యంలో విద్యార్థులు ఆకలితో ఇబ్బంది పడకుండా వారిలో మనసిక ఒత్తిడీని తగ్గి ంచి ఆరోగ్యానికి పంచేందుకు ప్రతిరోజు సాయంత్రం లేదా ఉదయం ఉడకబెట్టిన పెసర్లు, పల్లి , బెల్లం, ఉడకబెట్టిన పెబ్బేర్లు, ఉడకబెట్టిన శనగలు, బిస్కెట్లు తదితర స్నాక్స్ (అల్పాహారం) అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏ మేరకు పాఠశాలలో ఖాతాలోకి డబ్బులు జమ చేసింది. దీంతో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రోజుకు ఒక విద్యార్థికి రూ.15 చొప్పున ఖర్చు చేసి స్నాక్స్ అందిస్తున్నారు.





**వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం..**

పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధిం చాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుంది. జిల్లా అధికా రుల ఆదేశాల మేరకు.. ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లడం జరుగుతుంది. తమ పాఠశాల విద్యార్థులు జిల్లాలో ముందు వరుసలో ఉంచేందుకు తమ వంతు కృషి చేస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నాం.

**- సత్యనారాయణ, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు, ,జెడ్పీహెచ్ఎస్, చిన్నపొర్ల.**

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నవ తెలంగాణ - మరికల్**

మండల కేంద్రంలో సోమవారం రైతు వేదిక ఆవరణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం కన్మనూర్, ఎగ్లస్పూర్, జిన్నారం, చిత్తనూర్, నాలుగు గ్రామాలకు 35 షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్దిదారులకు మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హుల ందరికీ అందిస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ లబ్దిదారులకు మరికల్ మండల,35 చెక్కు లు మరికెల్ మండలంలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు మొత్తం 35 చెక్కులు, ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాట్లాడుతూ కన్మనూర్ పాఠశాల ఆవరణ యందు పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ స్టడీ మెటీరియల్ పంపిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు, కళ్యాణ లక్ష్మి షాదీ ము బారక్ చెక్కులు, గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్, వంటి పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఎస్ వెంకట్ రెడ్డి, విజయ మోహన్ రెడ్డి, కురువ శీను, తెలుగు సత్యనారాయణ, సాయినాథ్ గౌడ్, గోపాల్, తహసీల్దార్ అనిల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్, విజయకుమార్, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 'పరీక్షలను పండగలా భావించాలి '

**నవ తెలంగాణ - నారాయణపేట**

పరీక్షలు ఒత్తిడీ లేకుండా రాయాలని, పరీక్షల కన్న జీవితం గొప్పదని పరీక్షలను పండగల భావించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థులకు సూచించారు. సోమవారం జరిగిన పరీక్ష పే చర్చలో విద్యార్థు లతో సంభాషిస్తూ పరీక్షలు తప్పినంత మాత్రాన నిరాశ నిస్పృహ పడాల్సిన అవసరం లేదని నిరంతరం ప్రశాంతంగా ఇతరులతో పోల్చు కోకుండా పరీక్ష లకు సిద్ధం కావాలని తెలిపారు. సందేహాలను గురువులతో సన్నిహితంగా ఉంటూ తీర్చుకోవాలని తెలియని విషయాలను తెలుసుకోవడంలో తప్పు లేదని అన్నారు. సరైన మోతాదులో నిద్ర, ఆహారం ఉండాల్సిందేనని ఆరోగ్య ంగా ఉంటేనే పరీక్షలు రాసేదని అన్నారు.జాజాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని డిజిటల్ టీవీలో వీక్షించారు. ప్రధాని ఇచ్చిన అమూల్యమైన సూచనలను పాటించి పరీక్షలకు అన్ని రకాలుగా సిద్ధం కావాలని ప్రధానోపాధ్యాయురాలు భారతి తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయ, హెచ్ భాను ప్రకాష్, నరసింహ, శ్రీదేవి, నిర్మల, లక్ష్మణ్ ప్రతాప్, రఘురాం రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బీరప్ప బండారోత్సవాలు



**నవ తెలంగాణ - మరికల్**

మాదాసి కురువ కులస్తుల ఆధ్వర్యంలో కాస్పే బీరప్ప బండారోత్సవాలను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 7:30 గంటలకు హోమం, 10:30 గంటలకు బండారోత్సవం నిర్వహించారు. బీరప్పకి మొక్కులు చెల్లించుకుని, తమ గొర్రెలు పెంచేందుకు మేము అడవుల్లో జీవించే వారమని, తమ వ్యాపారాలు చల్లంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం అన్న దానం చేశారు. బంధుమిత్రులు, ఆడపడుచులు, ఇంటి అల్లుండ్లు, తోటి మిత్రులు, ఒకరిపై ఒకరు , పసుపు బండారు చల్లుకున్నారు . ఈ కార్యక్రమంలో నారా యణ పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కుంభం కుమార్ రెడ్డి, కురువ కులస్తులకు పసుపు బండారు వారిపై వేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పూజారి కాస్పె పెట్టప్ప, పెద్ద మల్లయ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకు ఒకసారి కాస్పె ఎల్లమ్మ ,బీరప్ప బండారు ఉత్సవం ఆనవాయితీగా తాత, ముత్తాతల నుంచి వస్తున్న ఆచారం అన్నారు. కాస్పె,నాగరాజు, విజయ కుమార్, మహేష్ మాట్లాడుతూ మరికల్ మండలంలో ఐదు రంగాల కులస్తులు, ఒక్కొ కులస్తులు ఐదు సంవత్సరాలకు ఒకసారి బండారు కార్యక్ర మం నిర్వహిస్తారని పేర్కొన్నారు. తెలంగాణ ,ఆంధ్ర, ప్రాంతాల్లో ఎక్కువగా గొర్రెలు మేపటానికి వెళ్తారని, ఎక్కిడికి వలసవెళ్లిన ఐదు సంవత్సరాలకు ఓ సారి బండారు వేసుకో వడానికి వస్తారని అన్నారు. ఈ సంద ర్భంగా వచ్చిన మల్లికార్జున యువక సంఘం సభ్యులకు, వివిధ గ్రామ, మండలా, జిల్లాల నుంచి వచ్చిన కురువ మా దాసి కురువ కులస్తులకు, పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కస్పె కులస్తులు కే గోవర్ధన్ ,కే శ్రీనివాసులు, మల్లికార్జున యువజన సంఘం సభ్యులు, మహిళలు, మాదాసి కురువ రాష్ట్ర నాయకులు రాఘవేందర్, కుల పెద్దలు గౌడ్ పెద్ద లక్ష్మయ్య లంబడి రాములు, బొంబాయి అనుమంతు, లంబడి తిరుపతయ్య , జే మల్లయ్య కస్పే చిన్న మల్లేష్, మహేష్, మాదాసి కురువ రాచాల భీమరాజు, వివిధ మండలాల మాదాసి కురువ కుల సంఘం సభ్యులు, మరికల్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, ఆనంద్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు రెడ్డి, రఘుపతి రెడ్డి, జి గోవర్ధన్, పెంట మీద రఘు, పి రామకృష్ణారెడ్డి, టీ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ




**నవ తెలంగాణ - మరికల్**

మరికల్ మండల కేంద్రంలో రోడ్లపై వాహనాలను మోటార్ సైకిల్ ను నిలిపితే ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఎస్ఐ రాములు హెచ్చరించారు. సోమ వారం మండల కేంద్రంలో పలు రహదారులను ఎస్ఐ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడా లన్నారు. నిర్లక్ష్యంగా జ్యూస్ డబ్బాలు, రోడ్లపై వాహ నాలను నిలిపితే అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండలంలోని పలు ప్రధాన రహదారుల్లో నిలిపిన వాహనాలను ట్రాఫిక్ పోలీసులతో తొలగించారు.

## మెనూ ప్రకారం ..మధ్యాహ్న భోజనం అందించాలి : ఎంపీడీఓ



**నవ తెలంగాణ - ఊట్కూర్**

పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలని ఎంపీడీఓ ధనుంజయ గౌడ్ అన్నారు సోమవారం మండల పరిధిలోని పెద్ద జట్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గదిలో నిల్వ ఉన్న బియ్యం , పప్పు, అలాగే విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో వెంట ఉట్కూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.



**పోలింగ్ స్టేషన్‌ల పరిశీలన**

మండల పరిధిలోని పెద్ద జట్రం అవుసలోని పల్లి గ్రామాలలోని పోలింగ్ స్టేషన్‌లను ఎంపీడీవో ధనుంజయ గౌడ్ సోమవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్ర మంలో ఊట్కూ ర్ గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
మంగళవారం | ఫిబ్రవరి 11, 2025 | www.navatelangana.com

## ప్రజావాణికి 41 ఫిర్యాదులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 41 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీఓ శ్రీనివాసరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పి ంచారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్య లను త్వరి తగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అధ్యయనం చేసి, అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. సోమవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంఆర్‌సీ హెచ్ఆర్‌డీ ఇనిస్టిట్యూట్ 139వ స్థాయి-డీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లాకు విచ్చేసిన కేంద్ర సచివాలయ సేవల సెక్షన్ ఆఫీసర్ల 16 మంది అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా భౌగోళిక పరిస్థితులు, నియోజకవర్గాలు, మండలాలు, జిల్లాలో అమలు అవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గురించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణా పర్యటన ద్వారా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల ప్రాముఖ్యత,అమలు తీరును అధ్యయనం చేసి, ప్రజల అవసరాలను అనుసరించి పాలసీ మార్పులు చేయడంతో పాటు పథకాల అవగా హన పెంచి అమలులో పారదర్శకతను మెరుగుపరచేందుకు అధికారులు ప్రత్యక్ష పరిశీలనలు నిర్వహించాలని సూచించారు. శిక్షణకు వచ్చిన అధికారులంతా ఫిబ్రవరి 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 18వ తేదీ వరకు నిర్దేశించిన షెడ్యూల్‌కి అనుగుణంగా జిల్లాలో పనిచేయాలని సూచించారు. 16 మంది శిక్షణాధారుల కోసం 4 గ్రూపులు ఏర్పాటు చేసి, జిల్లా స్థాయిలో డీఆర్డీఓ, ఈడీ ఎస్సీ అధికారులు నోడల్ పాయింట్‌గా, మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పురపాలక స్థాయిలో మున్సిపల్ కమిషనర్ సమన్వయ బాధ్యతలు నిర్వర్తిస్తారని తెలిపారు. జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, మిషన్ భగీరథ,వన మహోత్సవం, చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇల్లు, గృహలక్ష్మి, రైతు భరోసా, ఆయుష్మాన్ భారత్, నేషనల్ హెల్త్ మిషన్, స్వచ్ఛ భారత్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, పోషణ అభియాన్, విశ్వకర్మ, హ్యాండ్ లూమ్, అమృత్ 2.0 వంటి తదితర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. గ్రామ, మండల, పురపాలక స్థాయిలో పథకాల అమలు తీరును పరిశీలించి, వాటిపై అధ్యయనం చేసి, అమలులో ఉన్న సవాళ్లు, ప్రజలపై ప్రభావం, సమర్థత తదితర అంశాలను విశ్లేషించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, అడిషనల్ డీఆర్డీఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



# కులగణన సర్వేలో తప్పులను సరిదిద్దాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

కులగణన సర్వేలో చోటుచేసుకున్న తప్పులను సరిదిద్దాలని బీ ఆర్ ఎస్ వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అదేశాల మేరకు.. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 22 లక్షల మందిని జనాభా లెక్కల్లో లేకుండా చూపడం దారుణం అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎట్లా పెరుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 2014లో జరిపించిన ఎస్‌కేఎస్ ప్రకారం.. బీసీలు (ముస్లింలలోని బీసీలు కాకుండా) 51శాతం అని 1.85 కోట్లు నిర్ధారణ కాగా, అదిప్పుడు 46శాతం 1.64 కోట్లు శాతమేనని ప్రభుత్వం వెల్లడించడం, 5శాతం తగ్గించి చూపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక, ఈ తప్పుల తడక సర్వే నివేదికను అసెంబ్లీలో ఆమోదించడం, చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడు సమాచారమిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం దారుణమన్నారు. రాజ్యాధికారంలో బీసీలను భాగస్వాములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార కాంగ్రెస్ పార్టీలో పూర్తిగా లోపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో 42శాతం అమలు చేసే ఉద్దేశం కాని, బీసీలకు సబ్ ప్లాన్‌ను అమలు చేసే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేట తెల్లమయ్యిందన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పాలకులకు చులకనభావం నెలకొందని చెప్పడానికి మంత్రి మండలి కూర్పే నిదర్శనమని అన్నారు. బీసీలలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపు, యాదవ్, ముదిరాజ్, కురువలకు మంత్రివర్గంలో చోటివ్వకపోవడం, రాజ్యాధికారంలో న్యాయమైన వాటా దక్కకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. కులగణన సర్వేలో చోటుచేసుకున్న తప్పు లను వెంటనే సరిదిద్దాలని, ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్స్ కల్పించాలని,కేబినెట్ విస్తరణలో నలుగురు బీసీలకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్న బీసీలను బీఆర్ఎస్ మరింత సంఘటితపరుస్తూ న్యాయమైన హక్కులు, వాటా కోసం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకులు మాధవ్, ఓంకార్, సందేశ్, పవన్, మహేష్, చక్రవర్తి, బన్ను, జానూ సుందర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలాల సంఖ్య పెంచాలని..
## అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో తీర్మానం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వాల్మీకి భవనంలో సోమవారం నూతన మండలాల ఏర్పాటు కు చేసిన సమావేశంలో వక్తలు గ్రామాల నుంచి వచ్చిన వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘ నాయకులు, సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు విస్తృతంగా చర్చించారు.ఆయా గ్రామాల నుంచి వచ్చిన నూతన మండలాల ప్రతిపాదనలనకు అందరిని కలుపుకొని మండలాలు ఏర్పాటు అయ్యేదాకా పోరాడుదామని వచ్చిన ప్రతిపాదనలను ఏకగ్రీవ తీర్మానం చేశారు.

ప్రతిపాదించిన మండలాలు..

మల్లకల్ మండలంలో ఎల్కూరు, బిజ్వారం , గట్టు మండలంలో బలిగేర, మాచర్ల, మిట్టదొడ్డి, చాగదొన, ఐజ మండలం నుంచి మేడికొండ, టీటీదొడ్డి , ధరూర్ మండలం నుంచి కేటీదొడ్డి, ఉప్పేరు, రేవులపల్లి, గద్వాల మండలంలోని పూడూరు, అనంతపురం, కేటీదొడ్డి మండలం నుంచి నందిన్నె గిరిజన. గిరిజన మండలంగా ఆలూరు, అలాగే గద్వాల నియోజకవర్గంలోని ధరూర్, మలకల్, బలిగెర, మాచర్లను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసి, గద్వాల , అలంపూర్ నియోజకవర్గాల్లో ఎంపీటీసీ స్థానాలను పెంచాలని తీర్మానించారు.

# ధరూర్ మండలాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలి

- యువజన కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని యువజన కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి కోరారు. సోమవారం అఖిలపక్ష కమిటీ అధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి కమ్యూనిటీ హాల్‌లో నూతన మండలాల ఏర్పాటు కోసం నిర్వహించిన సన్నాహక సమావేశంలో భాగంగా గద్వాల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ధరూర్ రవి హాజరై మాట్లాడారు. ధరూర్ మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ అవకాశాలు వచ్చిన గతంలో కొంతమంది పాలకుల నిర్లక్ష్య వైఖరితో గుర్తింపు రాలేదని, ఇప్పటికైన గద్వాల నియోజకవర్గంలో ఇంకా రెండు మూడు మున్సిపాలిటీలు ఏర్పాటు చేసేందుకు అవ కాశం ఉందని, అందుకు పరిపాలన సౌలభ్యాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ధరూర్ మున్సిపాలిటీ చేసేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈ అంశంపై స్థానిక వివిధ రాజకీయ పార్టీల నాయకులు, నిరుద్యోగ యువకులు, మేధావులు, రైతులు, ప్రజా కార్మిక సంఘాల నాయకులు ముం దుకు వచ్చి మున్సిపాలిటీ సాధనలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయ కులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, సీనియర్ సిటిజన్ ఫోరం మోహన్ రావు, ప్రభాకర్, అచ్చన్న గౌడ్, ఆంజనేయులు, అతికూర్ రహమాన్, పూడూరు ఈశ్వర్, చిన్నపాడు ఆంజనేయులు, ఎల్కూర్ తిమ్మప్ప, జంగం శేఖరయ్య, రాఘవేంద్ర, గోపాల్ రావు, టవర్ మక్బూల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాగుంట లక్ష్మీవెంకటేశ్వరస్వామికి రూ.50వేలు అందజేత



నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటీదొడ్డి మండలంలో పాగుంట వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నూతన కళ్యాణ మండపం నిర్మాణంకు రాయచూరు జిల్లాకు చెందిన పాండు నాయక్ రూ.50,000లు దేవాలయ పెద్దలకు సోమవారం అందజేశారు. ఆయనకి దేవాలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉద్యమ నాయకుడు ప్రభాకర్‌కు ఘన నివాళి



నవ తెలంగాణ - ఇటిక్యాల

జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రం యాక్తాపురం గ్రామానికి చెందిన ఉద్యమ నాయకుడు ప్రభాకర్‌కు అఖిలపక్షం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్షం, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులకు పేద కుటుంబాలకు సమస్యల వలయంలో చిక్కుకున్న వారికి తన వంతు సహాయంగా సలహాలు సూచనలు ఇస్తూ ఆర్థికంగా వారిని వెన్నంటూ ఉంటే ప్రోత్సహిస్తూ ఎన్నో ఉద్యమమాలలో తన సహచరులకు అన్ని విధాల చేదోడు వాదోడుగా ఉంటూ విప్లవ స్ఫూర్తి దాయకంతో చదివే అన్నింటికీ మూలం చదువుకుంటే తలరాతలు కాదు మన ఆర్థిక స్థితిగతులు అన్ని మారిపోతాయని వారికి బోధించారన్నారు. ప్రతి ఒక్కరూ ఎదగాలని తను పడ్డ పరిస్థితులను తన పిల్లలకు ఉండకూడదని వారిని ఉన్నత చదువులకు సాగనంపి ఉన్నతంగా తీర్చిదిద్దాడని అన్నారు. నిత్యం పేద ప్రజల కోసం పరితపించే నాయకుడు అని, సమాజం కోసం పరితపించే నాయకుడు అని, అకాల మరణం తో నడిగడ్డ ప్రజలకు తీరని లోటు అన్నారు. ముఖ్యంగా పేద ప్రజల కు. ఎంతో మంది నిరు పేదలకు ,నిస్సహాయకులకు, బడీ ఈడు పిల్లలకు నిత్యం సహాయం చేసేవాడన్నారు. అనేక ఉద్యమాల్లో, తెలంగాణ ఉద్యమం లో ఆయన పాత్ర మరువలేనిది, వామ పక్ష భావజాలం తోటి వారికి సహపడే గుణం ఆయన సొంతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు, అఖిల పక్ష నాయకులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడంలో ..
# రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం : కలెక్టర్



నవతెలంగాణ - వనపర్తి

స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో రిటర్నింగ్ అధికారి కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. పతి రిటర్నింగ్ అధికారికి ఎన్నికల నిబంధనలు క్షుణ్ణంగా అర్థం అయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని మాస్టర్ ట్రైనర్లని ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఐ.డీ. ఓ.సీ సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్లకు నిబంధనల పై కలక్టర్ అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్లు ఫిబ్రవరి 12న రిటర్నింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వనున్న నేపథ్యంలో మాస్టర్ ట్రైనర్ లకు కలక్టర్ మరోమారు అవగాహన కల్పించారు. నామినేషన్ వేసేందుకు వచ్చిన ప్రతి పోటీ దారుకి ఎన్నికల్లో పోటీ చేసే విధంగా అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థి తో పాటు ప్రతిపాదకుడు, మరో వ్యక్తి కలిపి ముగ్గురిని రిటర్నింగ్ అధికారి గదిలో అనుమతించాలని సూచించారు. నామినేషన్ సరిగ్గా ఇచ్చేవిధంగా అవగాహన కల్పించాలని నామినేషన్ పత్రంలో ఏమైనా తప్పులు, లోపాలు ఉంటే పరిశీలించి నోటీస్ ఇవ్వాలని సూచించారు. జడ్పీటీసీ కి పోటీ చేసేందుకు 5000 లు ఎంపిటిసి కి అయితే 2500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. సర్పంచి, వార్డు మెంబర్ గా పోటీ చేసేందుకు వారి పేర్లు సంబంధిత గ్రామ పంచాయతీ ఓటరు జాబితాలో పేరు తప్పక ఉండాలని, అదే జెడ్పీటీసీగా పోటీ చేసేందుకు తప్పనిసరి కాదన్నారు. నామినేషన్ పత్రాలు స్వీకరించే రోజు నుంచి స్క్రుటిని , విత్ డ్రా, గుర్తుల కేటాయింపు వరకు ప్రతి చోట రిటర్నింగ్ అధికారి తీసుకోవాల్సిన బాధ్యతలు, ఎన్నికల నిబంధనల పై అవగాహన కల్పించారు. రిటర్నింగ్ అధికారులకు ప్రతి అంశం అర్థమయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డి.పి. ఓ సురేష్, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహ..
## ప్రోత్సాహక బహుమతిని అందజేసిన కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ కులాంతర వివాహ ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. గద్వాల పట్టణానికి చెందిన లక్ష్మీ - సూర్య ప్రకాష్‌లు ఎస్సీ కులాంతర వివాహం చేసుకున్నందుకు, ప్రభుత్వ స్కీమ్ ద్వారా రూ.2,50,000 ప్రోత్సాహక బహుమతిగా మంజూరైనట్టు తెలిపారు. ఈ మొత్తాన్ని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో జంటకు బాండ్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సరోజ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సత్వరమే ఫిర్యాదులను పరిష్కరించాలి

- ఎస్పీ శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల


సత్వరమే ఫిర్యాదులను పరిష్కరించాలని ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎస్పీ కార్యాల యానికి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి పలు సమస్యల పై వచ్చిన ఆరు ఫిర్యాదులపై డీఎస్పీ మొగిలయ్యా, అలంపూర్, గద్వాల , శాంతి నగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి న్యాయం చేకూర్చాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులలో విచారణలో ఎలాంటి జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పూర్తిచేసి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశి ంచారు. ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి 2, కుటుంబ/ఇతర తగా దాలకు సంబంధించి 2, ఇతర అంశాలకు సంబంధించి 2 ఫిర్యాదులు అందాయని తెలిపారు.

## నేడు చేనేత కార్మికులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

చేనేత కార్మికులకు చేనేత పొదుపు నిధి థ్రిఫ్ట్ ఫండ్ పథకంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రవేశపెట్టిన చేనేత పొదుపు నిధి థ్రిఫ్ట ఫండ్ పథకం గురించి,చేనేత జౌళి శాఖ సహాయ సంచాల ఆధ్వర్యంలో 11వ తేదీ మంగళ వారం ఉదయం 9.00 గంటలకు స్వకులశాలి జీవేశ్వర నిలయం, కళ్యాణ మండపం పాండురంగ స్వామి దేవాలయం పక్కన గల ఫంక్షన్ హాల్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరవు తారని, గద్వాల చేనేత కార్మికులందరూ అవగాహన సదస్సుకు హాజరు కావాలని కోరారు.

## గాయకుడికి సన్మానం




నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా సోమవారం ధరూర్ మండలంలోని ఉప్పేర్ గ్రామంలో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఆహ్వాన కోరిక మేరకు.. గాయకుడు బిజ్వారం ఎస్.తిరుమలేష్ హాజరై విద్యార్థినీ, విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత సామాజిక పలు అంశాలపై చైతన్యం అయ్యే విధంగా బిజ్వారం ఎస్.తిరుమలేష్ చక్కటి పాటలతో ఆకట్టుకొని అవగాహన కల్పించారు. అనంతరం బిజ్వారం తిరుమలేష్ ను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌరీ శంకర్, ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, జయరాజు, సంపత్ కుమార్,రాజ్యలక్ష్మి,రామకృష్ణ, జగదీష్,రాజేందర్, కలిసి శాలువతో సన్మానించారు.

## పేదలను ఆదుకోవడమే లక్ష్యం


- హెడ్ కానిస్టేబుల్ దండోద్కర్ వెంకోజీ



నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు, బలహీన వర్గాల నిరుపేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి ఆదుకోవడమే లక్ష్యమని హెడ్ కానిస్టేబుల్ దండోద్కర్ వెంకోజీ అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన పోలె సుగుణమ్మ(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన సుగుణమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న హెడ్ కానిస్టేబుల్ దండోద్కర్ వెంకోజీ తనవంతు సాయంగా బియ్యం, వంట సామగ్రి తదితర వస్తువులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా డ్రైవర్స్ సంఘం మండల అధ్యక్షుడు కర్నె శంకర్ తనవంతు సాయంగా వెయ్యి రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకోజీ మాట్లాడుతూ.. నిరుపేద ప్రజలకు ఆపద వస్తే తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని.. తను చేసే వృత్తి పోలీస్ ఉద్యోగమైన.. తనకున్న దాంట్లో పేద ప్రజలకు సాయం చేయడం ప్రవృత్తిగా మార్చుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది, యువకులు, బాదిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం, మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి పట్టణ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణిలక్ష్మీ, షాదీ ముబారక్ 34 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి డబ్బులను కుటుంబాలకు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, కాంగ్రెస్ నాయకులు కేశం నాగరాజు గౌడ్, అరుణ్ కుమార్, మహేందర్ రెడ్డి, అయబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక




## వైభవంగా మహాకుంభ ప్రోక్షణ ప్రాణప్రతిష్టా మహోత్సవం

నవతెలంగాణ బిజినేపల్లి

–లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాణప్రతిష్టా మహోత్సవానికి విదేశాల నుంచి కదిలి వచ్చిన గ్రామస్తులు మండలంలోని నంది వడ్డెమాన్ గ్రామంలో శిథిలావస్థకు చేరిన పురాతన బాదామీ చాళుక్యులు, కాకతీయల కాలం నాటి ఆలయాని తొలగించి నూతనంగా నిర్మించిన లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పునఃనిర్మాణం మహోత్సవాలను ఐదు రోజు పాటు చేపట్టి సోమవారం చివరి రోజు మహాకుంభ ప్రోక్షణ ప్రాణప్రతిష్టా మహోత్సవాన్ని త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార రామనుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో వైభంగా నిర్వహించినట్లు ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు తిప్పిరెడ్డి నంద కిశోర్ రెడ్డి తెలిపారు.శాంతి కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రత్యేక పూజలను పర్యవేక్షించిన వారిలో ఆలయ కమిటి సభ్యులు కృష్ణామాచారి, కడారి వెంకటయ్య, శంకర్, వెంకటేశ్వర్లు, కురుమయ్య, అవులు రాములు, భూపతి సాగర్, గ్రామస్తులు తిప్పిరెడ్డి వెంకట్ రెడ్డి, అనితారెడ్డి దంపతులు, రాజేష్ శెట్టి దంపతులు, చంద్రశేఖర్ రెడ్డి దంపతులు, విష్ణువర్ధన్ రెడ్డి దంపతులు, వేమ యాదయ్య ఉమ దంపతులు, వేమ రామకృష్ణ, రమాదేవి దంపతులు ఉన్నారు.



## రూ.2 కోట్లతో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ

- అరబిందో పార్మ ఫౌండేషన్ వారి ఆర్థిక సాయం నిర్మాణం
- నవోదయ విద్యాలయంలో రూ.25 లక్షలతో వేసిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే
- వట్టెం వెంకన్న స్వామికి, వడ్డెమాన్ లోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని వట్టెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అరబిందో ఫార్మ ఫౌండేషన్ వారి సహకారంతో సీఆర్ఎస్ వండ్స్ రూ.2 కోట్ల ఆర్థిక సాయంతో అధునాతన మౌళిక వసతులతో నూతన భవన నిర్మాణానికి ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి భూమి పూజ చేసి శంఖుస్థాపన చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థులు జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ కమీషనర్ సందడి దేవేందర్ రెడ్డి, సందడి నరేందర్ రెడ్డి, సందడి సురేందర్ రెడ్డిలు అరబిందో ఫార్మ ఫౌండేషన న్ను విజ్ఞప్తి చేయడంతో పాఠశాల నిర్మాణం చేపట్టన సం స్థ సభ్యులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మిగిలిన భవనం పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి విడదల చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రీన్ బోర్డులు అవసరముంటే వెంటనే అందిస్తానని పాఠశాల ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం వట్టెం వెంకన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి జవహర్ నవోదయ విద్యాలయం ప్రాంగణంలో రూ.25 లక్షల వ్యయంతో వేసిన 5 వం దల మీటర్ల సీసీ రోడ్డును విద్యాలయం ప్రిన్సిపాల్ భాస్కర్ కుమార్ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. ఈసందర్భంగా విద్యాలయంలోని విద్యార్థులను పాఠశాలలో అందుతున్న భోజనం, బోధన, వసతి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వడ్డెమాన్లోని లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట వట్టెం మాజీ సర్పంచులు అమృత్ రెడ్డి, అవంతి శంకర్, తిరుపతయ్య, మాజీ ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, మాన్యనాయక్, దగవంత్ గౌడ్, మోహన్ రెడ్డి, మల్లేష్ యాదవ్, రాగి మధు రెడ్డి, కత్తె ఈశ్వర్, అమర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్ నరేందర్ గౌడ్, డీఈ జవహర్ బాబు, ఏఈ జీవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు వాటా 5వేలకు పెంచాలి

- దివ్యంగులుగా పేరు మార్చడం కాదు వికలాంగుల జీవితాలు మార్చాలి
- మోడీకి పెట్టుబడిదారులపై ఉన్న ప్రేమ వికలాంగులపై ఎందుకు లేదు
- వికలాంగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వంను నిలదీస్తాం
- వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయకుంటే మోడీని వదిలిపెట్టం

నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్స్ స్కీం మాత్రమేనాని డాన్ని చట్టబద్ధమైన హక్కుగా మార్చాలని,వికలాంగులకు పెన్షన్ చట్టబద్ధమైన హక్కు సాధన కోసం,కేంద్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ వాటా 300 నుండి 5000 లకు పెంచాలని, ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని, 2025-26 కేంద్ర బడ్జెట్లో 5శాతం నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని పార్లమెంట్లో నిలదీస్తామని వక్తలు హేచ్చరించారు.సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది.దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి వేలాది మంది వికలాంగులు హాజరైనారు.ఈ ధర్నాకు హాజరై సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిటస్, శివాదాసన్, రహీమ్, ఎంపీ తిరుచ్చి శివ,సిపిఐ ఎంపీ వికాస్ రంజాన్ బట్టచర్య, పి సంతోష్ కుమార్ , టీఎంసీ పార్లమెంట్ సభ్యరాలు మౌషన్ నూర్,సమాజ్ వాది పార్టీ ఎంపీ జావెద్ అలీఖాన్,ఇండియన్ ముస్లిం లీగ్ ఎంపీ హరీష్ బిరెన్, పార్లమెంట్ సభ్యులు అజిత్ కుమార్ గోయాంక్, జాతీయ అధ్యక్షులు గిరీష్ కీర్తి, ప్రధాన కార్యదర్శి మురళీధరన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నంబు రాజన్, ఉపాధ్యక్షులు యం అడివయ్య, మాజీ జాతీయ అధ్యక్షులు క్రాంతి గంగూలీ తదితరులు మాట్లాడినారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూలి దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులున్నారని కేంద్ర ప్రభుత్వం చెప్తుంటే %ఔసఉ% లెక్కల ప్రకారం 16 శాతం మంది వికలాంగులు ఉన్నారని అన్నారు కానీ వికలాంగుల జనాభాను గుర్తించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శలు చేశారు .2012 నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని, దీనితో వికలాంగులు ఎట్లా బ్రతుకుతురని ప్రశ్నించారు. నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెంచిన మోడీకి వికలాంగుల పెన్షన్స్ పెంచాలానే ఆలోచన ఎందుకు రావడం లేదన్నారు. ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకాన్ని వికలాంగులందరికి వర్తింప చేయకుండా 3.8శాతం మంది వికలాంగులకే ఎందుకు ఇస్తున్నారని అన్నారు.రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు.2015డిసెంబర్ 3న అర్భటంగా ప్రధాన మంత్రి ప్రారంభించిన సుగమ్య భరత్ అభియాన్ పథకం అమలుకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిధులు బడ్జెట్లో ఎందుకు కేటాయించలేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అసమర్థత వలన 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం,2025-26 కేంద్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చెయ్యి చూపారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమనికి 0.025 శాతం కేటాయించడం ఎంత వరకు సమంజసం అన్నారు. మోడీ పాలనలో కేటాయించిన నిధుల్లో 2020-21లో 64శాతం, 2021-22లో 86శాతం, 2022-23లో 79 శాతం, 2023-24 లో 93 శాతం విడుదల చేయకుండా వికలాంగుల గురించి మాట్లాడే హక్కు మోడీ ప్రభుత్వంకు ఎక్కడిదాని అన్నారు. స్కీం ఫర్ ది ఇంప్లిమెంటేషను ఆఫ్ పర్సన్ విత్ డిజేబుల్స్ యాక్ట్ పథకానికి కేటాయింపులు మరింత తగ్గించడం ఆందోళన కల్గిస్తున్నదని అన్నారు 2022-23లో 250.39 కోట్లు, 2024-25లో 135.33 కోట్లు కేటాయిస్తే 2025-26 బడ్జెట్లో 115.10 కోట్లకు తగ్గించరని అన్నారు.గత బడ్జెట్లో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు 758.01 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్ లో 741.80 కోట్లకుతగ్గించారు.మానసిక వికలాంగుల కోసం అమలవుతున్న తెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ కోసం గత బడ్జెట్ లో 90కోట్లు కేటాయిస్తే 2025-26 బడ్జెట్ లో 79.60 కోట్లకు తగ్గించారు.పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చేసిన సిఫార్సులను విస్మరించరని అన్నారు.,ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకం )కు కేటాయింపులను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిరకరించిందని ప్రశ్నించరు వికలాంగుల జనాభాలో కేవలం 3.8 శాతం మంది వికలాంగులకే వర్తించే ఇందిరా గాంధీ నేషనల్ డిసబుల్డ్ పెన్షన్ స్కీం పథకంను వికలాంగులందరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు జాన్సీ రని,శ్యామ్య గంగూలీ,కోశాధికారి చక్రవర్తి, సహాయ కార్యదర్శి రిషికేష్, కేంద్ర కమిటీ సభ్యులు కే వెంకట్, ఆర్ వెంకటేష్,జె రాజులతో పాటు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్కర్నూల్ జిల్లా కమిటీ అధ్యక్షులు యం కురుమయ్య, ఉపాధ్యక్షులు ఆనంద్, లింగం గౌడ్ , సహాయ కార్యదర్శులు నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు శిరీష, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## ప్రతిభకు పట్టం

- నైపుణ్యం వల్లే ఉపాధి నజరానా
- స్కిల్ యూనివర్సిటీతో యువతకు మహర్ధశ
- కేంద్ర సహకారం ఉండాలి
- యువత భవితను మార్చే టాస్క్
- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ



**ప్రతిభకు పట్టం కట్టే రోజులు వచ్చాయి. రంగం ఏదైనా కళాహీనంగా ఉంటే ఉపాధి అవకాశాలు దరిచేరవు. తనలో దాగివున్న నైపుణ్యతను ఉపయోగించుకోవడం వల్లనే ఉద్యోగ నజరాన ఏర్పడుతోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టాస్క్ద్వారా యువత భవితను మార్చేందుకు వడివడిగా అడుగులు వేస్తోంది. అంది వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని అన్ని విధాల అభివద్ధిలోకి రావాలని టాస్క్ సీఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పిలుపునిస్తున్నారు. స్కిల్ సెంటర్ ల ద్వారా అటు పారిశ్రామిక రంగానికి ఇటు ఉపాధి కోరే యువతకు అనుసంధానంగా ఉండి నైపుణ్యాన్ని పెంచుకోవాలని ఆయన కోరుతున్నారు.**



నవ తెలంగాణ

మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మనం పనిచేసే రంగం ఏదైనా నైపుణ్యం మనలో ఉంటే ఆ రంగానికి వన్నె వస్తుంది. యువత లో దాగి ఉన నైపుణ్యాన్ని వెలికి తీయలేక ఎక్కువ మంది ఉపాధి లేక ఆందోళన చెంది తనువు చాలిస్తున్న రోజుల నుండి ఈ ప్రాంత యువతను బయట పడేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.లక్షలు ఖర్చు చేసి ఏళ్లతరబడి డిగ్రీ పీజీ పీహెచ్డీలు చేసిన వాళ్లు నేడు ఏ పని చేయాలో తెలియక అచేతన స్థితిలో ఉన్నారు. ఉన్నత చదువులు చదివితేనే ఉద్యోగాలు వస్తాయన్న అభిప్రాయంతో ఉండి రెంటికి చెడ్డ రేవడి మదిరిగా తయారవుతున్నారు. ఇలా జరగ కూడదనే మంచి ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అందులో యువతకు కొన్ని కోర్సులను ప్రవేశపెట్టి యువతకు ఉపాది బాటలు వేయనుంది. ఈ కోర్సుల ద్వారా తమకు ఇష్టమైన వాటిలో ప్రవీణ్యం సంపాదించు కోవచ్చును. ఇప్పటికే యూనివర్సిటీ ప్రాథమికంగా తెలంగాణ రాష్ట్రంలో నడుస్తోంది. ఇందులో బగంగానే టాస్కును ఏర్పాటు చేసి యువతలో దాగిఉన్న నైపుణ్యతను వెలికి తీసి వారిని ఆయా రంగాలలో ఉపాది ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే టాస్క్ ఆద్వర్యంలో యువతలో నైపుణ్యంను గుర్తించి వారికి ఉపాధి ఇచ్చే పనిలో ఉన్నారు. స్కిల్ సెంటర్లు సైతం ప్రారంబించడానికి సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఉపక్రమిస్తున్నారు. ముఖ్యంగా స్కిల్ సెంటర్ల ఏర్పాటుపై ఇప్పటికే ఉపాద్యాయులు, డాక్టర్లు, వైద్యులు, లెక్చరర్లు, మేధావుల అభిప్రాయాలను తీసుకున్నారు.



### స్కిల్ వెలికితీతతో యువతలో వెలుగులు

తెలంగాణ రాష్ట్ర యువతలో వెలుగులు రాబోతున్నాయి. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ గురించి ఆలోచించలేదు. తెలంగాణలో యువత శాతం అత్యధికంగా ఉంది. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలకు ఉపాదికి దూరంగా ఉన్నారు. అందుకే తెలంగాణ ప్రభుత్వం యువత కోసం ఒక యూనివర్సిటీ తీసుకొచ్చి వారికి వృత్తి బోదన చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఇప్పటికే ఉన్నత చదువులు పూర్తి చేసిన వారికి ఏరంగంలో ఆసక్తి ఉందో ఆరంగంలో వారిని నైపుణ్యులుగా తీర్చి దిద్ధే పనిలో స్కీల్ యూనివర్సిటీ, టాస్క్, స్కిల్ సెంటర్ల పేరుతో జరిగే యజ్ఞంలో తెలంగాణ ప్రజలు సహాయ సహకారాలు అందివ్వాలని కోరుతున్నాం.

### కేంద్రం సహకారం ఉంటే...

తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీకి నిధులు ఇవ్వడంలో కేంద్రం ముందుకు రావాలి. కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పార్లమెంటులో స్కిల్ యూనివర్సిటీ అంశాన్ని ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి విద్యార్థులను ప్రతిభావంతులనుగా తీర్చి దిద్దే ప్రయత్నంలో బాగంగా ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీకి రూ. 100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది. కార్పస్ ఫండ్‌ను రూ. 300ల నుండి 500 ల వరకు ఏర్పాటు చేస్తున్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని విజయవంతం చేయడానికి 2047 నాటికి అభివృద్ధి చెందిన రాష్ట్ర లక్ష్యాన్ని సాకారం చేసేందుకు నిధులు సమకూర్చాలన్న ప్రతిపాదన ఏమైనా ఉందా అని అడిగారు. చామల కిరణ్‌కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి యూనివర్శిటీ తాము నిధులు ఇవ్వలేమని చెప్పడం దారుణం అని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. విద్యారంగం కేంద్రం, రాష్ట్ర పరిధిలో ఉన్న సంస్థ అని మరి కేంద్ర సహకారం ఎందుకు ఇవ్వడం లేదో అర్థం కావడం లేదని కొందరు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.